

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 66 | గురువారం 06-03-2025 | పేజీలు : 12 | వెల-6


# బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

## సూపర్ సిక్స్ పేరుతో

# ప్రజలకు టోపీ

కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిరదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై విరీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే విరీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హావిరీల కోసం అరకోర కేటాయింపులు చేశారు.

-మిగతా2లో



లెక్కలు తప్ప...అన్నింటా సున్నాలే

బడ్జెట్ గారడీ అని తేలిపోయింది.

నిరుద్యోగ భృతి పేరుతో మోసం

4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా

మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం

పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి

గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు

అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు కనుకే

విరీడియా ముందుకు వచ్చా

బడ్జెట్‌పై నిలదీసిన వైకాపా అధినేత జగన్



# గీత దాటొద్దు

## అంతర్గత విషయాలు బయట మాట్లాడొద్దు

నా పనితీరు నచ్చకుంటే సోనియా, రాహుల్‌కు ఫిర్యాదు చేయండి

పనిచేస్తున్నది ఎవరు.. యాక్టింగ్ చేస్తున్నదెవరో తెలుసు

నివేదికలు ఇవ్వకపోయినా పని తీరు తెలిసిపోతుంది

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్

తెలంగాణ నందిపత్రిక

పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పె ట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఇవాళ గాంధీ భవన్ లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసిన ట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవర నేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు.

## తల్లికి వందనానికి

# త్వరలో మార్గదర్శకాలు

2లో



# వైసీపీలో నెక్ట్స్ అరెస్ట్

# రజినిదేనా?



## మొన్న వంశీ.. నిన్న పోసాని.. ఏసీబీ కేసులో బిగుస్తున్న ఉచ్చు..

**మొన్న వంశీ.. నిన్న పోసాని.. నెక్ట్స్ ఎవరు ! ఏపీలో వరుస అరెస్ట్‌ల వేళ వినిపిస్తున్న ప్రశ్న ఇది. అధికారం అడ్డం పెట్టుకొని చాలామంది వైసీపీ నేతలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు గుప్పిస్తున్న కూటమి సర్కార్.. ఒక్కొక్కరి లెక్కలు తేలుస్తోంది. ఇలాంటి పరిణామాల మధ్య మాజీ మంత్రి విడదల రజిని చుట్టూ ఏసీబీ ఉచ్చు బిగుస్తోంది. దీంతో త్వరలోనే ఆమె జైలుకెళ్లక తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయ్. దీనికి సంబంధించి పోలీసులు ఇప్పటికే అన్నీ సిద్ధం చేయగా.. కొన్ని అనుమతులు రావాల్సి ఉందని తెలుస్తోంది.**

2019లో చిలకలూరిపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రజిని.. జగన్ సెకండ్ కేబినెట్‌లో మంత్రి పదవి దక్కించుకున్నారు. వైద్యారోగ్య శాఖా మంత్రిగా పని చేశారు. 2024 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి గుంటూరు వెస్ట్‌కు మారిపోయి.. ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్నారు. ఓటమి తర్వాత అటు పార్టీలోనూ.. ఇటు పర్సనల్‌గా రజినికి కష్టాలే ఎదురవుతున్నాయ్. ఇప్పుడు ఏసీబీ ఉచ్చు బిగుసుకునే

-మిగతా2లో

# సిఐడి నోటీసులపై స్టే ఇవ్వండి

## హైకోర్టులో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పిటిషన్

2లో



## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో

# సీఎం చంద్రబాబు సమావేశం..

**ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు**

**వరుస సమావేశాలో ఫుల్ బిజీ**

**తాజాగా గడ్కరీని కలిసి ఏపీకి రావాల్సిన నిధులపై చర్చ**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశమవుతున్నారు. తొలుత కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో, ఆ తర్వాత కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఏపీకి రావాల్సిన నిధులు,

## రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా

-మిగతా2లో

పదేపదే కోర్టుకు గైర్హాజరవుతుండటంతో కోర్టు నిర్ణయం

ఏప్రిల్ 14న తుది విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

లేకుంటే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరిక



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్



పవన్ కల్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు

జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేశారన్న నారా లోకేశ్

అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని వ్యాఖ్యలు

2లో

# భారీగా బోగస్‌లు



**వైద్యాధికారుల విచారణలో బహిర్గతం**

**79 మంది మాత్రమే అర్హులుగా తేలిన వైనం**

**మిగిలిన వారంతా నాలుగేళ్లుగా నెలకు రూ.10వేలు బొక్కేశారు!**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్య పింఛన్లపై పెద్దఎత్తున ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. జిల్లాలోని పశ్చిమప్రాంతంలో పెద్ద సంఖ్యలో బోగస్‌లు ఉన్నట్లు ప్రచారం జరిగింది. పలువురు ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని జిల్లాస్థాయి సమావేశాల్లో కూడా ప్రస్తావించారు. మరోవైపు అధికారులకు ఫిర్యాదులు కూడా వెల్లువెత్తాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బోగస్‌లపై విచారణకు ఆదేశించింది. అందుకోసం ఇతర జిల్లాలకు చెందిన వైద్యాధికారులను నియమించారు.

## బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది.

ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయిచింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత

మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ.. ఎగనామం పెడుతున్నారు. చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు.. ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే.. రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా.. మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్.. సెవెన్ కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం.. దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే.. రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా వీరి బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది.పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఇలా.. బహిరంగంగా మాట్లాడతారా?. ఇలాంటి వ్యక్తి సీఎంగా అర్హుడేనా?.. . ఇలాంటిక్తిని సీఎం స్థానంలో కొనసాగించడం ధర్మమేనా?. అని జగన్ ప్రశ్నించారు. మా హయాంలో సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచాం. మా హయాంలో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. విద్యారంగంలో కీలక సంస్కరణలు తెచ్చాం. నాడు-నేడు కింద స్కూళ్ల రూపురేఖలు మార్చేశాం. చంద్రబాబు హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది. మా హయాంలో 66 లక్షల మందికి పెన్షన్‌లు అందించాం. బాబు పాలనలో 62 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నారు. కొత్తగా ఎవరిని చేర్చకపోగా.. ఉన్నవాళ్లలో 4 లక్షల మంది లబ్దిదారులను తొలగించారు.బడ్జెట్ కేటాయింపుల్లోనూ పెన్షన్ నిధులు తగ్గించేశారు. రూ.15 వేలు ఇస్తామని వాహనమిత్రకు ఎగనామం పెట్టారు. ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ క్యాలెండర్ అమలు చేశాం. మా హయాంలో అక్కాచె÷%--%లలెళ్లకు భరోసా ఉండేది. తమ కాళ్లపై నిలబడేలా అడుగులు ముందుకు వేశాం. ఇప్పుడు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి పథకాలు లేవు. విద్యాదీవెన పథకానికి నిధులు ఇవ్వలేదు. ఫీజులు కట్టలేక పిల్లలు చదువులు వదిలేసే పరిస్థితికి వచ్చారు. ఈ పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ పోరాటం చేయనుంది. మార్చి 12న విద్యార్థులు, తల్లిదండ్రుల సమన్వయంతో వైఎస్సార్‌సీపీ ఫీజు పోరు ఉంటుంది కూటమి ప్రభుత్వంలో.. వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య ఇలా అన్ని రంగాలను నాశనం చేశారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేశారు. మేం తెచ్చిన విప్లవాత్మక మార్పులను.. నిర్వీర్యం చేశారు. మిర్చి రైతులను దారుణంగా మోసం చేశారు. సమస్య పరిష్కరించామని అసెంబ్లీలో అబద్దాలు చెబున్నారను. కేజీ మిర్చి కూడా కొనలేదు. ఉద్యోగులను చంద్రబాబు దారుణంగా మోసం చేశారు. కోవిడ్‌లాంటి మహమ్మారి టైంలోనూ మెరుగైన జీతాలు.. అదీ సకాలంలో మేం చెల్లించాం. ఇవాళ జీతాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్లను ఎగ్గొట్టారు. ఐఆర్, పీఆర్సీ, పెండిరగ్‌బకాయిలు ఇవన్నీ ఇవ్వబోమని చంద్రబాబు ప్రభుత్వం చెబుతోంది. అయ్యా.. పయ్యావులగారూ.. కరోనా టైంలోనూ సాకులు చెప్పకుండా మేం అన్నీ సక్రమంగా నడిపించాం. ఇప్పుడు వీరిరు ఎగ్గొటడానికి సాకులు వెతుకుతున్నారు. 2014-19కి రూ.4 లక్షల కోట్ల అప్పులు ఉంటే.. 2024 నాటికిరూ.6 లక్షల కోట్ల అప్పు ఉంది. కాగ్ లెక్కలు కూడా ఇదే స్పష్టం చేశాయి. కానీ, రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని ప్రచారం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ అబద్దాలు చెప్పించారు. సాధారణంగా.. బడ్జెట్ గ్లాన్స్‌లో పదేళ్ల కిందట అప్పుల లెక్కలు ఉంటాయి. కానీ, లెక్కలు చూపిస్తే ఎక్కడ దొరికిపోతామోనని మొన్నటి బడ్జెట్ లో అది చూపించలేదు. చంద్రబాబు, ఆయన మనుషుల జేబుల్లోకి డబ్బులు వెళు న్నాయి. ఆర్థికవేత్తల అంచనాకి కూడా అందకుండా చంద్రబాబు ప్రజలపై బాదుడు బాదబోతున్నారు. అయ్యా స్వామీ.. ఏంది ఈ మోసాలు?.. బడ్జెట్ అంతా అంకెల గారడీ.. దీనిని పట్టుకుని బాహుబలి బడ్జెట్ అనడం వాళ్లకు మాత్రమే చెల్లుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొంత ఆదాయం ఏకంగా 9.5 శాతం పెరిగిందని చంద్రబాబు చెబుతున్నారు. ఎ కానీ, కాగ్ నివేదిక చూస్తే.. ఎస్ఓఆర్ తగ్గింది. చంద్రబాబు వచ్చాక ఆదాయం తగ్గింది. రాష్ట్ర సొంత ఆదాయం ఎస్ఓఆర్ పెరగలేదు. అది పెరగకపోగా, చాలా తగ్గింది. మూల ధన వ్యయం కూడా దారుణంగా తగ్గింది. ఇలాంటి పరిస్థితులున్నా, చంద్రబాబు ఏమంటున్నాడు. జీఎస్‌డీపీ 12.94 శాతం నమోదు అవుతుందని చెబుతున్నాడు. ఎలా సాధ్యం?. వాస్తవాలు ఇలా ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ రూ.3,22,359 కోట్లు ఎలా సాధ్యం? ఇది అంకెల గారడీ కాదా?. పైగా దీన్ని బాహుభలీ బడ్జెట్ అనడం వీరికే చెల్లిందని మండిపడ్డారు. ఎమ్మెల్సీ విజయంతో ప్రజల్లో తమకు సానుకూలత ఉందన్న కూటమి ప్రభుత్వ వాదనపై జగన్ స్పందించారు. ప్రపంచ చరిత్రలో ఎమ్మెల్సీ ఫలితాల్లో రిగ్గింగ్ చేసేవాళ్లను ఎక్కడా చూడలేదు. ఫస్ట్ టైం ఇక్కడే చూశా. అయినా ఉత్తరాంధ్ర స్థానంలో టీచర్లు కూటమికి బాగా బుద్ధి చెప్పారు. అక్కడ రిగ్గింగ్ కుదరదు కాబట్టి ఓడిపోయారు

అసెంబ్లీలో రెండే పక్షాలు ఉన్నాయి.. ఒకటి అధికారం.. మరొకటి ప్రతిపక్షం . ప్రధాన ప్రతిపక్ష హోదా మాకు కాకుంటే ఇంకెవరికి ఇస్తారు . రెండు వైపులా వీరిరే కొడతామంటే.. ఇదేమైనా డబుల్ యాక్షన్ సినిమానా?

గతంలో టీడీపీ నుంచి ఐదుగురు మా వైపు వచ్చారు. మరో పది మందిని లాగుదామంటే నేనే వద్దన్నా.. ఏం మాట్లాడతావో మాట్లాడు.. నేను వింటా అని చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా ఇచ్చా. ఇదే ఆయనకు నాకు తేడా

మైక్ ఇస్తేనే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయి. అది ఇవట్లేదు కాబట్టే ఇలా వీరిడియా ముందుకు రావాల్సి వస్తోందని అన్నారు. టీడీపీ తర్వాత జనసేన అతిపెద్ద పార్టీ అని.. కాబట్టి తాము ఉండగా ఈ ఐదేళ్లు వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారని వీరిడియా ప్రతినిధులు జగన్ వద్ద ప్రస్తావించారు. పవన్ కల్యాణ్ అనే వ్యక్తి కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ. జీవిత కాలంలో ఒక్కసారి ఆయన ఎమ్మెల్యే అయ్యారు అని జగన్ సెట్కెర్ వేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షం వర్షన్ వినిపించే అవకాశం లేకపోవటంతో.. తమ వైపు నుంచి ప్రజలకు వివరించటం కోసమే ఈ సమావేశం అని తెలిపారు.

అహంకారానికి నిలువెత్తు రూపం జగన్

విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నం

అసెంబ్లీకి రాకుండా అబద్దాలు చెబితే ఎలా

అధికారం ఉన్నా..లేకున్నా జగన్ ఎప్పుడూ ప్రజలకు దూరమే జగన్ విమర్శలపై కౌంటర్ ఇచ్చిన మంత్రి లోకేశ్

అమరావతి,మార్చి5(ఆర్ఎన్ఎ): అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని అబద్దాలు చెబితే ప్రజలు నమ్మరని అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే నిజాలంటే మేమూ చెబుతామని అన్నారు. అసెంబ్లీ వీరిడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు 'వైకాపాకు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదని నిర?యించారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావట్లేదు? ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి సీఎంను కించపరిచేలా మాట్లాడుతారా? ప్రతిపక్ష హోదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించట్లేదు. పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత? సీఎం, డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు. ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెడుతున్నాం' అని లోకేశ్ వివరించారు.

'జగన్‌కు చట్టాలు ఉల్లంఘించటం అలవాటు కాబట్టి.. మేము కూడా చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా జగన్ వితండ వాదం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి ప్రెస్‌వీరిట్ పెట్టి .. మళ్లీ బెంగళూరురు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. జగన్ 40లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు, ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి. 40లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంటుందని లోకేశ్ ప్రశ్నించారు. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది. మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరా అని ఆక్షేపించారు.

## వైసీపీలో నెక్ట్స్ అరెస్ట్ రజినిదేనా?

పరిస్థితి కనిపిస్తోంది.

ఏకంగా రూ.2 కోట్లకు పైగా వసూలు..!

మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత.. రజినీ భారీగా వసూళ్లు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయ్. స్టోన్ క్రషర్ యజమానుల నుంచి.. ఏకంగా 2 కోట్లకు పైగా వసూలు చేశారనే ఆరోపణలు వినిపించగా.. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారణ జరిపారు. వసూళ్ల పర్వం నిజమేనని తేల్చారు. ఈ నివేదికను ప్రభుత్వానికి కూడా అందించారు. రిపోర్ట్ ఆధారంగా అవినీతి నిరోధక శాఖ ఇప్పటికే దృష్టి సారించింది. కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి జాషువాపై కేసు నమోదుతో పాటు.. విచారణ చేసేందుకు అనుమతించాలన్న ఏసీబీ అభ్యర్థనకు సీఎస్ అనుమతి మంజూరు చేశారు.

రజిని అరెస్ట్ ఖాయం..!

ఇక రజినిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టేందుకు అనుమతించాలని గవర్నర్‌కు ఏసీబీ లేఖ రాసింది. గవర్నర్ నుంచి అనుమతి రాగానే రజనీపై కేసు నమోదు చేయడంతో పాటు విచారించేందుకు ఏసీబీ రెడీగా ఉంది. అదే జరిగితే.. ఎలాగూ నేరం ప్రూవ్ కావడంతో.. రజిని అరెస్ట్ ఖాయం అనే చర్చ జరుగుతోంది. ఏసీబీ రూపంలోనే కాదు..

రాజకీయంగానూ రజినిని కష్టాలు వెంటాడుతున్నాయ్. క్లియర్‌గా చెప్పాలంటే.. పరిస్థితులు ఫుట్‌బాల్ ఆడేస్తున్నాయ్ ఆమెతో ! గత ఎన్నికల్లో ఓటమి తర్వాత.. రజినిని చాలా వివాదాలు చుట్టుముట్టాయ్. ఇసుక, కమీషన్లు, భూ అక్రమాల్లో రజని హస్తంపై చాలా ఫిర్యాదులు వస్తున్నాయ్ ఇప్పటికీ! ఓవైపు ఓటమి.. మరోవైపు అవినీతి ఆరోపణలు రజనిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ్. తనపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేందుకు రజని ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నారు. ప్రత్తిపాటిపై ఆ మధ్య ఫైర్ అయింది కూడా అందుకే. రజినీకి పార్టీ హైకమాండ్ కూడా సపోర్ట్‌గా ఉండడంతో.. ఇప్పటికీ పార్టీలో మంచి పట్టుందనే అనుకున్నారు అంతా ! ఐతే పార్టీలో ఆమెకు ఎలాంటి ప్రాధాన్య పోస్టూ లేదు. ఇప్పటికీ రజిని మాజీ మంత్రి మాత్రమే. పార్టీపరంగా ఆమెకు ఇప్పటికీ మంచి పోస్టు దక్కలేదు. జంపింగ్ దాదాపు ఫిక్స్ అయినట్లే అనే గుసగుస.. గత ఎన్నికల ముందు చిలకలూరిపేట నుంచి గుంటూరు వెస్ట్‌కు పంపించారు జగన్. ఐతే అక్కడ ఓడిపోవడంతో.. తనకు జిల్లా అధ్యక్ష పదవి దక్కుతుందని రజిని ఆశించారు. అయితే ఆ పోస్టును అంబటి రాంబాబుకు ఇచ్చారు. కనీసం గుంటూరు అర్బన్ జిల్లా పదవి అయినా ఇస్తారనుకుంటే.. అది కూడా జరగలేదు. ఇక చిలకలూరిపేటలో అయినా పరిస్థితులు బాగున్నాయా అంటే.. అదీ లేదు.

లోకల్ నాయకుడు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌తో చిలకలూరిపేటలో విభేదాలు కొనసాగుతున్నాయ్. రజిని మళ్లీ చిలకలూరిపేటకు వస్తే.. తాను పార్టీని వీడేందుకు కూడా సిద్ధం అన్నట్లుగా రాజశేఖర్ తీరు కనిపిస్తోంది. చిలకలూరిపేటలో రజిని మళ్లీ యాక్టివ్ కావడంతో.. జంపింగ్ దాదాపు ఫిక్స్ అయినట్లే అనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. జగన్‌కు సన్నిహితుడిగా రాజశేఖర్‌కు పేరు. అలాంటిది ఇప్పుడు అధినేత నిర?యం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తి రేపుతోంది. ఇప్పుడు రజినిని బ్యాడ్‌టైమ్ వెంటాడుతుందా అనిపిస్తోంది.. వరుస పరిణామాలు చూస్తుంటే..!

# ఎండుతున్న పొలాలకు సాగు నీరు ఇవ్వాలి

ఎండుతున్న పొలాలకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో రైతులు పురుగుమందు డబ్బాలు పటుకుని నిరసన తెలిపారు. వారం నుంచి బిక్కేరులో నీరందక వరి పంట ఎండిపోతోందని, అధికారులకు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు తమ గోడును చెప్పినప్పటికీ వారు పట్టించుకోలేదని విమర్శించారు. బిక్కేరు వాగుకు వారం రోజులుగా అధికారులు నీరు వదడంతో మోత్కూరు, సదర్‌షాపురం చెక్ డ్యాంమ్‌ల వరకే నీరు అందిందని, చిన్నపడిశాల, జానకీపురం, వస్తాకొండూరు, తాటిపాముల, చిర్రగూడూరు గ్రామాలకు సాగు నీరు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. బిక్కేరు వాగును నమ్ముకొని వరి పంట సాగు చేస్తే నీరు లేకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు రైతు కుటుంబం నుంచి వచ్చాడని, రైతుల కష్టాలు కూడా ఎమ్మెల్యేకు తెలుసు అని అన్నారు. వెంటనే సాగు నీరును బిక్కేరు వాగులోకి రప్పించి ఈ ప్రాంతంలోని ఉండే పంటలను కాపాడాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎండుతున్న పొలాల పరిస్థితిని వివరించాలని ఎమ్మెల్యే మందుల సామేలును రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు పచ్చిమట్ల వెంకటయ్య, పంజాల అంజయ్య, అంబటి సమ్మయ్య, చింత వెంకటయ్య, బోనాల అశోక్, బాబు, పంగిడయ్య, శ్రీకాంత్, నవీన్, వెంకన్న, వెంకటయ్య, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

**ఎండిన వరికి పరిహారం ఇవ్వాలి** భువనగిరి రూరల్ : భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.25వేల పరిహారం అందించి, కొండపోచమ్మ ద్వారా చెరువులను నింపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ డిమాండ్ చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో ఎండిన వరి పైర్లను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. కాళేశ్వరం జలాలతో చెరువులను నింపి, రైతులకు సాగు నీరు అందజేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ సాగు నీరు లేక భూగర్భ జలాలు అడుగంటి చేతికొచ్చిన పంట పొలాలు ఎండిపోయి, రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మోటె ఎల్లయ్య, రైతులు ఎర్రబోయిన రమేశ్, నారాయణ, నర్సింహ, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు



## తల్లికి వందనానికి త్వరలో మార్గదర్శకాలు

'తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. 'తల్లికి వందనం' పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ఇస్తాం. బడ్జెట్‌లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో దీనికి ఏడాదికి రూ.5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందు సూపర్-6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'తల్లికి వందనం' పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తాం' అని లోకేశ్ తెలిపారు.

## సిఐడి నోటీసులపై స్టే ఇవ్వండి

ఏపీ హైకోర్టులో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఇచ్చిన సీఐడీ నోటీసులపై స్టే ఇవ్వాలని పిటిషన్ లో కోరాడు రామ్ గోపాల్ వర్మ. కమ్మ రాజ్యంలో కడప రెడ్లు' సినిమాపై ఒంగోలు, అనకాపల్లి, మంగళగిరిలో సీఐడీకి ఫిర్యాదులు అందాయి. దానికి తోడు విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమాను చిత్రీకరించారని వర్మపై గతంలోనే ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలని వర్మకి సీఐడీ నోటీసులు జారీ చేసింది. దీంతో సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాడు ఆర్జీవీ. రేపు విచారణకు వచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఇప్పటికే వ్యూహం సినిమాకు సంబంధించి ఇప్పటి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కించపరిచేలా సినిమా తీసాడని ఆర్జీవీపై కేసు నమోదు అవగా ఒంగోలులో విచారణకి హాజరయ్యాడు ఆర్జీవీ. ఇప్పుడు సీఐడీ అధికారుల నోటీసులు నేపథ్యంలో విచారణకు మినహాయింపు కోరుతూ హైకోర్టును ఆశ్రయించాడు రామ్ గోపాల్ వర్మ.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం చంద్రబాబు సమావేశం..

పెండింగ్ ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కూటమి ఎంపీలు కూడా పాల్గొన్నారు. చంద్రబాబుతో సమావేశంపై నితిన్ గడ్కరీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం కొనసాగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష చేపట్టామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారని గడ్కరీ వెల్లడించారు.

## రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా

ఉత్తరప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. ఆయన పదేపదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు ఈ నిర?యం తీసుకుంది ఏప్రిల్ 14న తుది విచారణకు హాజరు కావాలని, లేదంటే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించింది. మూడేళ్ల క్రితం మహారాష్ట్రలో జరిగిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ... వీరసావర్కర్‌ను అవమానించినట్టు ఆరోపణలు ఎదుర్కొంరటున్నారు. వీరసావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుండి పెన్షన్ కూడా తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర సమరయోధుడైన వీరసావర్కర్‌ను కించపరిచేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఉత్తరప్రదేశ్ కోర్టులో ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా విధించింది. రాహుల్ గాంధీ తరఫున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరయ్యారు. ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ ప్రస్తుతం బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే పదేపదే విచారణకు గైర్హాజరవుతుండటంతో కోర్టు జరిమానా విధించింది.

## పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత?: నారా లోకేశ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ మనిషి కార్పొరేటర్ కు ఎక్కువ... ఎమ్మెల్యేలకు తక్కువ... జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యాడు అంటూ పవన్ పై జగన్ వ్యాఖ్యలు చేశారు. దీనిపై లోకేశ్ మాట్లాడుతూ... డిప్యూటీ సీఎంపై జగన్ వి దిగజారుడు మాటలని విమర్శించారు. అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని అన్నారు. అసలు పవన్ కు వచ్చిన మెజారిటీ ఎంత, జగన్ కు వచ్చిన మెజారిటీ ఎంత? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా, అధికారం కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని లోకేశ్ విమర్శించారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయట అని మంత్రి నారా లోకేశ్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఇక, వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకూడదు అన్నది ప్రజలే నిర?యించారు... ఈ విషయం జగన్ కు ఎందుకు అర్థం కావట్లేదు? అని లోకేశ్ ప్రశ్నించారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదా గురించి జగన్ సీఎంను కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తనను తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించడంలేదు అని వ్యాఖ్యానించారు. 11 సీట్లు ఎందుకు వచ్చాయో జగన్ ఓసారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిదని అన్నారు. ఎన్నికల ముందు ఎగిరెగిరి పడ్డ జగన్

## ఇప్పుడేమో ఎదురుదాడి విమర్శలు

### పవన్ గురించి మాట్లాడే అర్హత లేదు

వై నాట్ 175 అని ఎగిరిన మనిషి 11కు పడిపోవడంతో మతి భ్రమించి, ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మాజీ సీఎం జగన్‌పై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా విమర్శలు గుప్పించారు. జర్మనీ చట్టాలు ఏపీలో అమలు చేస్తానంటే ఎలా? అని ప్రశ్నించారు. తాడు బొంగరం లేని పార్టీ వైసీపీ అని సెటర్లు వేశారు. ఇంగిత జ్ఞానం లేదు కాబట్టే తనకు తాను శాశ్వత పార్టీ అధ్యక్షుడిగా జగన్ ప్రకటించుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రజా జీవితంలో ఒక్క రూపాయి అయినా ఇచ్చి దాతగా జగన్ నిలబడ్డాడా ? పవన్ కళ్యాణ్ వేలాదిమందికి ఆర్థిక సాయం చేశారని అన్నారు. నిన్నటి పట్టభద్రుల ఎన్నికల్లో తీర్పు ఇచ్చింది యువత కాదా? సూపర్ 6 గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. మాటకు కట్టుబడి ఉంటూ విలువలతో కూడిన రాజకీయాలు చేయటం జగన్ అలవాటు చేసుకోవాలని సూచించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు పెట్టి వెళ్లిపోయిన వాడు ఇవాళ రైతుల గురించి మాట్లాడుతున్నాడని అన్నారు. నిజాయితీగా ఒక్కరోజైనా జగన్ పనిచేశాడా? అన్ని÷ర్ అయ్యారు. అధికారంలో ఉండగా వర్క్ ఫ్రమ్ హోమ్ ముఖ్యమంత్రిగా ముద్రపడిన వ్యక్తి కాస్త ఇప్పుడు వర్క్ ఫ్రమ్ బెంగుళూరు ఎమ్మెల్యేగా మారాడని కామెంట్స్ చేశారు. జగన్ కోడికత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ అని మేం అనలేక కాదు, మాకు సభ్యత ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతుంది.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అరికటిక సంఘం రాష్ట్ర స్థాయి కార్యవర్గ సర్వసభ్య సమావేశం విస్తృతస్థాయిలో





**నంద్యాల జిల్లా బ్యూరో :-మార్చి 05 పల్లె వెలుగు** నంద్యాలలోని నేషనల్ కంప్యూటర్ కానారేన్స్ హాల్,పద్మావతి నగర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరెకటిక సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో నంద్యాల పట్టణంలో ఆరెకటిక సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కుల పెద్దల సమక్షంలో కుల బంధువుల సమక్షంలో అందరి సమ్మతంతో ఎన్నుకోవడం జరిగినది. నంద్యాల పట్టణంలో నూతనంగా నిర్మించబోవు సంఘ భవనమునకు 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయమును కర్నూలు వాసులైన శ్రీ ఘోడ్కారి మహేష్ రావు ప్రకటించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ ఆరెకటిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.శివరాం బాబాజీ (మంగళగిరి), ఆల్ ఇండియా కోర్ కమిటీ సభ్యులు సూర్యకారి ప్రతాప్ రావు గుడికల్), పి. శ్రీనివాస రావు (మాజీ కార్పొరేటర్,కర్నూల్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరెకటికసంఘం ఉపాధ్యక్షుడు డిబ్బికారి విష? (విజయవాడ), ధర్మకారి క ృషా?జి రావు (కర్నూల్), ఆరెకటిక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు సూర్యకారి మహేష్ రావు ( డోన్), ఆంధ్రప్రదేశ్ ఆరెకటిక మహిళా సంఘం అధ్యక్షురాలు హనుమంతకారి నర్సు బాయ్ ( నందికొట్కూరు), గుత్తి సునామా జకినీ మాత దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతకారి సురేష్ రావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరెకటిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్(డోన్), బేతంచర్ల వాస్తవ్యులు కుమార్కారి బ్రహ్మయ్య , దుర్గా ప్రసాద్ ( కర్నూల్) తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి నంద్యాల పట్టణం కుల బంధువుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

**అధ్యక్షులు : కళ్యాణ్ కారి రమేష్ రావు**

వర్కింగ్ ప్రెసిడెంట్: హాదేకారి మోతి ఫణి

ఉపాధ్యక్షులు: ధర్మకారి హరి ప్రసాద్ రావు ప్రధాన కార్యదర్శి: ధర్మకారి మనోహర్ రావు కోశాధికారి: ధర్మకారి శ్రీకాంత్ అధ్యక్షులుగా బిడికికారి నాగేంద్ర రావు మరియు ఘోడ్కారి మహేష్ రావు సలహాదార్లు గా: బిడికికారి పాండు ఫణేశ్వరరావు, మల్కారి నర్సోజీ రావు మరియు హనుమంతకారి శంకర్రావు.

**కార్యవర్గ సభ్యులు:** ,బిడికికారి విజయ్ ,బిజిన్కారి రాజశేఖర్ ,హనుమతకారి వెంకట్రావు ,ఘోధ్కరి సుదర్శన్ రావు ,హనుమంతకారి రవీంద్రుడు ,ఘోధ్కరి లక్ష్మీనారాయణ ,ధర్మకారి నాగరాజు ,ఘోధ్కరి వెంకట్రావు ,డోంగర్ కారి రాజేష్ రావు ,ఘోడ్కారి కిరణ్ కుమార్ , హీరాలాల్ , పలంగ్తోడు కిషోర్ కుమార్ , ధర్మకారి.శ్రీనివాసరావు ( ఎస్.కె.ప్రింటర్స్ ), బిడికికారి నాగరాజు ,బిడికీకారిఅనీల్ , హనుమత్ కారి చంద్రశేఖర్ ,బిడికీకారి వీరేంద్ర రావు , హనుమత్ కారి భువనేష్ ,మహేష్ రావు

**మహిళా విభాగం :**

మహిళా అధ్యక్షులు: శ్రీమతి ఛడీకారి నర్సు బాయ్ ప్రధాన కార్యదర్శి: శ్రీమతి ఛడీకారి మల్లీశ్వరి బాయ్ మరియు శ్రీమతి కమలాకారి జానకి బాయ్ నంద్యాల పట్టణ ఆరె కటిక కుల బంధువుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది. బిడికికారి నాగేంద్ర రావు అధ్యక్షులులిఆరెకటిక సంఘం నంద్యాల

# శ్రీశైలం లో సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం. మార్చి 05 . పల్లె వెలుగు** శ్రీశైలం లో సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించారు.ప్రతి బుధవారం, సంకటహం చవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.


# హైకోర్టును తప్పుదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - రాజేంద్రప్రసాద్ ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి వెలోర్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఏ కుమార్



**కర్నూలు . పల్లె వెలుగు** హైకోర్టు ను తప్పుదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని రాజేంద్రప్రసాద్ ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి వెలోరే అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఏ కుమార్ డిమాండ్ చేశాడు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందున్న గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నేను రాజేంద్రప్రసాద్ బిసి ఎస్సి ఎస్టి ఓసి సంక్షేమ సంఘం లో పనిచేస్తున్నానని నా వద్దకు అనేకమంది సమస్యల పరిష్కారం కోసం వచ్చేవారని అన్నారు. నా ద ృష్టికి వచ్చిన సమస్యలను పోలీసుల ద్వారా, ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి వాటి ప్రస్కారం కోసం పోరాటాలు చేస్తుంటానని అన్నారు. ఇలాంటి క్రమంలోనే బంగారు పేటకు చెందిన దేవపాల అనే వ్యక్తి నాకు తెలిసిన కొంతమంది స్నేహితుల వద్ద డబ్బు తీసుకుని సమస్యలు తీరుస్తానని మోసం చేశారన్నారు. అంతేకాక జయపాల్ అనే వ్యక్తి ఇంకా అనేకమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసినందుకుగాను అతనిపై 2024 అక్టోబర్ 2 న కర్నూలు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాము. పోలీసు వారు చర్యలు తీసుకోక పోవడంతో మేము హైకోర్టును ఆశ్రయించి, కోర్టు ద్వారా కేసు రిజిస్ట్రేషన్ కోసం రిట్ వేయడం జరిగిందని అన్నారు. కోర్టు కేసుకు సంబంధించి పోలీస్ అధికారులు దేవ్పాలపై గతంలోని కేసు ఫైల్ చేశామని కోర్టును తప్పుదోవ పట్టించారు అని తెలిపారు. దేవ పాల్ పై కేసు కట్టామని చెబుతున్న పోలీసులు 2024 సెప్టెంబర్ 12 కోల్స్ కాలేజీ స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్ స ృష్టించి అమ్మిన కేసులో ముద్దాయి దేవపాల్ అని చూపిస్తూ మేము అక్టోబర్లో ఇచ్చిన ఫిర్యాదు పై కేసు కట్టామని హైకోర్టును పోలీసులు తప్పుదోవ పట్టించారని అన్నారు. ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 162 - 2024 ను చూసినట్లయితే పోలీసులు హైకోర్టును తప్పుదోవ పట్టించిన అందరికీ అర్థమవుతుందని అన్నారు. అక్టోబర్ లో ఇచ్చిన ఫిర్యాదు పై కేసు కట్టకపోగా సెప్టెంబర్ లో ఎఫ్ ఐ ఆర్ అయినా సంబంధం లేనటువంటి కేసు ను చూపిస్తూ దేవపాలను కాపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీస్ వారు తమ తప్పు తెలుసుకొని దేవ పాల్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి








## రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి

**కర్నూలు పల్లె వెలుగు .** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు.. మార్చి 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యా రాణి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో నిర్వహించారు.. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యత, అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు,భద్రతా, రక్షణ, గౌరవం తెలియ చేస్తూ అన్ని శాఖల సమన్వయంతో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు..ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## మహిళా సాధికారతను చాటేలా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మహిళా సాధికారతను చాటేలా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. వీడియో కానారేన్స్ అనంతరం కలెక్టర్ మహిళా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. డి ఆర్ డి ఎ, మెప్మా శాఖలు కీలక పాత్ర పోషించాలన్నారు..మహిళా సంఘాల్లో విజయవంతంగా వ్యాపారాలు చేస్తున్న వారిని, పారిశ్రామిక వేత్తలు తదితరులను ఈ వేడుకలకు ఆహ్వానించాలన్నారు.. ఆయా రంగాల్లో విజయాలు సాధించిన మహిళలను ఆహ్వానించి సన్మానం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..మహిళా దినోత్సవం సందరరేగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద బ్యాంకు రుణాల మంజూరు,బ్యాంక్ లింకేజి, ఇతర ఆర్థిక సహాయాలు మహిళా లబ్ధిదారులకు మెగా చెక్ లు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే నైపుణ్యాభివ ృద్ధి లో భాగంగా శిక్షణ పొందుతున్న వారిని కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు..జీవనోపాధిని పెంచే రాపిడో ఎలక్ట్రిక్ బైక్స్ వంటి ఆస్తుల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఒక సెంటర్ ను గుర్తించాలని కలెక్టర్ బీసీ కార్పొరేషన్ ఈడీని ఆదేశించారు..అలాగే ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ కు సంబంధించిన మహిళా లబ్ధిదారులకు మెగా చెక్ లు, ఇతర సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆయా శాఖలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఆహ్వానాలు పంపాలని కలెక్టర్ డిఆర్వో, ఐసిడిఎస్ పిడి లను ఆదేశించారు.సుమారు మూడు వేల మంది మహిళలు పాల్గొనేలా సమావేశపు వేదికను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రకాశం జిల్లాలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొనన్నున్నారని, ముఖ్యమంత్రి సందేశం, లైవ్ కార్యక్రమాన్ని వీక్షించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..సమావేశం లో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఐసిడిఎస్ పిడి నిర్మల , మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎల్ డి ఎం రామచంద్రరావు పాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**సోమిశెట్టి వెంకటేశ్వర్లు**



**కర్నూలు పల్లె వెలుగు** తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గత సార్వత్రి ఎన్నికలలో కొంత మందికి మిత్ర ధర్మాన్ని పాటిస్తూ కొన్ని స్థానాలను ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థులకు కేటాయించడ జరిగింది. అలా సీటు కోల్పోయిన వారిలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఉన్నారని వారికి ఇటీవల జరిగి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని, రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల పోటీ చేయుటకు మంచి అభ్యర్థులను ప్రకటించిన రోజే వారి గెలుపు ఖరారు అయిందని తెలుగుదేశంపార్టీ రా ప్రదాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. గత ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన క్రిషా?, గుంటూరు పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికలలో తెలుగుదేశంపా బీజేపీ, జనసేన పార్టీల కూటమి అభ్యర్థిగా తెలుగుదేశంపార్టీకి చెందిన శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని పోటీ 'ది పి ఒక మంచి అభ్యర్థిని ఎన్నుకొనే అవకాశాన్ని పట్టభద్రులకు కల్పించినందున పట్టభ ద్రులైన ఓటర్లు ఈ విజ్ఞతతో గతంలో ఎన్నడూ ఎక్కడా రాని మెజారిటీని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అందించారని అభ్య ప్రకటన మొదలైన తర్వాత పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, యువనేత, నారా లోకేష్ పార్టీ క్యాడర్ ను ఎన్నికలకు సన్నధం చేసి ప్రతి ఒక్క ఓటు విలువను తెలియజేసి అభ్యర్థికి మద్దతు కూ గట్టారు. అంతే కాకుండా మంత్రులను, ఎం. ఎల్. ఏలను, ఎం.పీలను, ఎం. ఎల్. సిలను చైర్మన్లను ఈ ఎన్నికల్లో" ఉపయోగించుకున్నారు. ఇందులో భాగంగా ప్రతిపాడు నియోజకవర్గమునకు బాధ్యతలను నాకు అప్పగించడం జరిగింది. నేను అక్కడ ఎం.ఎల్.ఏ రామాంజనేయులు తో పాటు ప్రతిపాడు నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ సు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలతో పాటు మండల స్థాయి కమిటీల నాయకులను సమన్వయ పరచుకొని, అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోసం 22 రోజుల పాటు శ్రమించడం జరిగింది. మా అందరి కృషి ఫలితంగా ప్రతిపాడు నియోజకవర్గంలో ఆరపాటి రాజేంద్రప్రసాద్ కి మంచి మెజారిటీ రావడం జరిగిందని, ఈ ఎన్నికలలో పని చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున క ృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. అదే విధంగా జనసీన పవన్ కళ్యాణ్ కి, బీజేపి నాయకులకు క ృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాస్ట్, ఇన్‌కమ్ సర్టిఫికేట్లు – ఒక్కసారి అప్లై చేస్తే ఎన్నిసార్లైనా తీసుకోవచ్చని మీకు తెలుసా?



మీ-సేవ కేంద్రాల ద్వారా పొందిన ఆదాయ, కుల ధ్రువపత్రాలు ఒక్కోసారి రెండో దఫా కూడా అవసరం అవుతాయి. ఆ టైంలో తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండానే 5 నిమిషాల్లోనే పొందవచ్చు. ఈ విషయం తెలియని చాలా మంది మళ్లీ మళ్లీ మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విలువైన టైం వ ృథా చేసుకుంటున్నారు. అలాంటి సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలు చూపించారు మీ-సేవ ఉన్నత అధికారులు. ఒకసారి పొందిన పత్రాలను సంవత్సరం లోపు ఎన్ని సార్లైనా రుసుం చెల్లించి తీసుకొనే వెసులుబాటును కల్పించారు.

**ఎలా తీసుకోవాలంటే? :** తొలిసారి తీసుకున్న ఆదాయ, కుల ధ్రువపత్రాలకు సంబంధించిన రసీదుపై అప్లికేషన్ నంబర్ ఉంటుంది. రెండో సారి అదే ధ్రువపత్రం అవసరం అయినప్పుడు మీ-సేవ కేంద్రానికి వెళ్లి అప్లికేషన్ లేదా ఆధార్ నంబర్ ఎంటర్ చేయగానే గతంలో పొందిన ధ్రువపత్రాల సమాచారం కంప్యూటర్లో కనిపిస్తాయి. అప్పుడు చిరునామా, సెల్?ఫోన్? నంబర్? నమోదు చేసి రూ.35 చెల్లిస్తే సరిపోతుంది. చిటికెలో ఆదాయ, కుల ధ్రువపత్రం మన చేతికి వచ్చేస్తుంది. సమయం ఆదా అవుతుంది.

## మతసామరస్యానికి, ప్రశాంతతకు ప్రతీక రాయచోటి

**మత విద్వేషాలకు అతీతంగా సోదరభావంతో మెలగాలి**

**ప్రజలు వదంతులు, పుకార్లను నమ్మరాదు**

**సామరస్యంతో మెలగాలి**

**ఇలాంటి సంఘటనలను వారి రాజకీయ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆపాదించడం బాధాకరం.**

**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**కడప రాయచోటి చీఫ్ బ్యూరో మార్చి 5:పల్లె వెలుగు** మత సామరస్యానికి, ప్రశాంతతకు ప్రతీక రాయచోటి అని మత విద్వేషాలకు అతీతంగా సామరస్యం, సోదరభావంతో ప్రతి ఒక్కరు మెలగాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణంలో మంగళవారం జరిగిన ఘటన బాధాకరమని ఆయన పేర్కొన్నారు. కొంత మంది ఆకతాయిలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడమే కాకుండా ఇతరులకు అసౌకర్యం కలిగించడం బాధాకరమన్నారు. శాంతియుతంగా కార్యక్రమాలు జరుపుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధానాలతో ఇతరులను ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు పోలీసులు సమన్వయంతో సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా ప్రజలందరూ సామరస్యంతో మెలగాలని ఆయన కోరారు. ఇరు వర్గాలకు చెందిన కొంత మంది ఆకతాయిలు అసంబద్ధమైన నినాదాలతో రెచ్చగొట్టి దాడికి పాల్పడడం మంచిది కాదన్నారు. ఇప్పటికప్పుడు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడుతూ ఎవరికైనా ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించామన్నారు కొంత మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ప్రస్తుతం రాయచోటి పట్టణంలో ప్రశాంత వాతావరణం ఉంది. ఈ పరిస్థితిని చెడగొట్టడానికి కొంత మంది సత్యదూరం, అసంబద్ధమైన పుకార్లను వ్యాప్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మా ద ృష్టికి వచ్చింది. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కవ్వింపు చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు ప్రత్యేకమైన నిఘా పెట్టి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రజలందరూ సంయమనంతో మెలగాలి.



పల్లె వెలుగు

గురువారం 06-03-2025

# రైతులకు గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలి..



**డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి..**

**జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏ.ఐ.కే.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకుల డిమాండ్.**

పల్లె వెలుగు దేవనకొండ:- రైతాంగానికి మండల గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్ర, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు దాదాపుగా 200 రకాల పంటలకు పైగా పండిస్తున్న కేవలం 20 నుంచి 25 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటిస్తున్నాయన్నారు. అది కూడా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేయడం లేదన్నారు. ఏ గ్రేడ్ మిర్చి ధర ప్రస్తుతం 17000 గా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 11700 ఇస్తున్నామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల పేరు చెప్పి అధికారాలు చేపట్టి పబ్బం గడుపుకొని రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఏపీ అంటే అమరావతి పోలవరమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సమస్యలు, పె%శీ%డింగ్ ప్రాజెక్టుల పైన కూడా ద ృష్టి



సారించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, నకిలీ విత్తనాలు,పురుగు మందులను అరికట్టి రైతుకు ప్రోత్సాహకం అందించకపోతే రైతు మనుగడ ప్రశ్నార్ధకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున రైతు సమస్యల పైన రైతాంగం పైన ప్రభుత్వం ద ృష్టి సారించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతు చైతన్య యాత్రలు నిర్వహించి రైతులను చైతన్య పరచి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు క ృష?, రవికుమార్, అనుమప్ప, కోదండ, మహమ్మద్ పాల్గొన్నారు.

# గుర్తింపు లేకుండ నిర్వహిస్తున్న టాపర్ కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలి



**పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి5 ఎమ్మిగనూరు పట్టణంలో విద్యాను వ్యాపరంగ మర్చుతున్న టాపర్ నవోదయ కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్ యు జిల్లా కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బుధవారం రోజున టాపర్ కొచింగ్ సెంటర్ కు ఎంక్వయిరీ వచ్చిన డిప్యూటీ డీఈఓ వెంకటరమణ రెడ్డి గారికి వినతిపత్రం అందచేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రంగు రంగుల కరపత్రాల ఫ్లెక్సీలతో విద్యార్థులకు కోచింగ్ పేరుతో వేరు వేరు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కోచింగ్ ఇస్తామంటూ హాజర్లు వేయిస్తూ ఇలాంటి కోచింగ్ సెంటర్ ప్రైవేట్ ప్రభుత్వ యాజమాన్యాలు యదేఛగా విద్యార్థులను అడ్మిషన్స్ పంపిస్తున్న ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 30 వేల నుండి 70వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు.అదేవిదంగా ఈ కోచింగ్ సెంటర్లో ప్రభుత్వ అనుమతులు హాస్టల్స్ లేకపోయినా నిబంధనలు తుంగలో తొక్కి యదేచ్ఛగా సెంటర్లను నడుపుతూ విద్యార్థులకు విద్యార్థుల పథకాలు తల్లికి వందనం తప్పుదోవ పట్టిస్తూ సరైన ఫ్యాకల్టీ లేకుండా కోచింగ్ ఇస్తు విద్యాను అందించకుండా విద్యార్థులకు సరిపడే గదులు మౌలిక సదుపాయాలు కల్పించకుండా వేలకు వేలు విద్యార్థుల నుండి వసూళ్లుచేస్తూ



అక్రమంగా నడుపుతున్న టాపర్ కోచింగ్ సెంటర్స్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఈఓ వారు కోరుతూ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు చేయాలని వారు డిమాండ్ చేశారు.సీజ్ చేయని పక్షాన దశలవారీగా ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ కార్తీక్ పాల్గోన్నారు.

# జిల్లాలో ఉపాధి హామీ పనులు 200 రోజులు పరిధిలో కల్పించి వలసల నివారించాలి

**-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం**

నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు :నంద్యాల జిల్లాలో ఉపాధి హామీ పనులు 200 రోజుల పని దినాలు కల్పించి జిల్లాలో వలసలు నివారించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా డి.ఆర్వో. రాము నాయక్ కి జిల్లా సమితి తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాధాక ృష? తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి. బి.నారాయణ. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ కార్మిక సంఘం జిల్లా నాయకులు జిలాని భాష.మనోహర్. ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు.ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు. కే రాధాక ృష? మాట్లాడుతూ. జిల్లాలో గ్రామీణ హామీ ఉపాధి హామీ పథకం పనులలో రాజకీయ జోక్యం ఎక్కువైనందువల్ల వ్యవసాయ కార్మికులకు పనులు దొరక్క ఆకలి ద ప్పులతో పొట్ట చేత పట్టుకుని ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఆవేదన తెలిపారు.నంద్యాల జిల్లా. డోన్ ప్యాపిలి నందికొట్కూరు ఆత్మకూరు. నియోజకవర్గంలో పలు మండలాల.గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు లేకపోవడంతో. గుంటూరు. అలాంటి ఇతర ప్రాంతాలకు బతుకు జీవనం కోసం పిల్ల పాపలతో సహా వలసలకు వెళ్లడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు వలసలు నివారించే ప్రయత్నం చేసి వారికి ఉపాధి కల్పించేందుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేసి వారికి రోజు వేతనం 700 రూపాయలు మంజూరు చేయడం వల్ల వలసలు ఆగుతాయని అన్నారు.జాబ్ కార్డు తో నిమిత్తం లేకుండా అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలని పెండింగ్ బకాయి బిల్లులు తక్షణమే చెల్లించాలని ఉపాధి హామీల్లో రాజకీయ జోక్యాన్ని ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయం నివారించి గ్రామాలు వదిలి వలస వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాలని చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పరిస్థితులు ఈ ఏర్పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు యువతి ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వ్యవసాయానికి సాగునీరు అందిస్తే ఉపాది అవకాశాలు పుష్కలంగా పెరిగితాయని వలసల నివారణకు ఉపయోగపడుతుందని ఉపాధి హామీ చట్టంలో పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కూటమి ప్రభుత్వంలో అధికారంలో వచ్చిన తర్వాత రాజకీయ కారణాలతో తీసివేసిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# కేసీ కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు :కేసీ కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నంద్యాల కె.సి.కెనాల్ కార్యాలయం దగ్గర రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, ఆద్వర్యంలో కె.సి.కెనాల్ ఆయకట్టు రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు.కేసీ కెనాల్ ఆయకట్టులో సుమారు 70000 వేల ఎకరాలు రబీ పంట కొనసాగుతోంది.ఈ పంటలకు ఏప్రిల్ 30వ తేదీ వరకు నీరు అందించాల్సిన అవసరం ఉంది.కానీ అర్ధాంతరంగా కేసి కాలువలో నీటి విడుదలను ప్రభుత్వం నిలుపుదల చేయడం వలన పంటలు ఎండిపోవడం, రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరంలో సుమారుగా 120 రోజులు క ృషా?, తుంగభద్ర నదులు ప్రవహించి 1562 టిఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా చేరినప్పటికీ అర్ధాంతరంగా నీటి విడుదలను ఎందుకు ఆపారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం బోటాబొటిగా వర్షాలు కురిసినా, శ్రీశైలంలో రిజర్వాయర్ కు చాలా తక్కువ నీరు చేరినప్పటికీ రబీ పంటలు పూర్తి అయ్యేంతవరకు నీటిని అందించిన విషయాన్ని రైతులు గుర్తు చేసారు.ధర్నా అనంతరం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి కె.సి.కెనాల్ ఎగ్జిక్యూటీవ్ అధికారి కి ఫోన్ ద్వారా మాట్లాడుతూ రబీ పంటలను ద ృష్టిలో ఉంచుకొని, నీరు విడుదల చేయకపోతే తీవ్రంగా నష్టపోయే అంశాన్ని పరిగణనలోకి తీసుకొని, తక్షణమే కేసీ కెనాల్ లో



నీటి విడుదలను పునరుద్ధరించి ఏప్రిల్ 30 తేది వరకు కొనసాగేలాగా కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.దీనిపై ఎగ్జిక్యూటివ్ అధికారి స్పందిస్తూ.. తాను పై అధికారుల ద ృష్టికి తీసుకొనివెల్తానని, దీనిపై త్వరలో నిర?యం తీసుకుంటామని తెలిపారని అన్నారు. అనంతరం కె.సి.కెనాల్ సూపరింటెండెంట్ కు రైతులు వినతిపత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో బెక్కం చిన్న రామక ృష?రెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మరియు కె.సి.కెనాల్ ఆయకట్టు పరిధిలో వివిధ మండలాల రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాకు మద్ధతు ధర రూ.25వేలు ఇవ్వాలి.

**సిపిఎం నాయకుల డిమాండ్.**

కేసముద్రం, మార్చి 05 పల్లె వెలుగు మిర్చి రైతులకు క్వింటా మద్దతు ధర రూ.25 వేలు చెల్లించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్నలు మాట్లాడుతూ రైతులు మిర్చి తోటలు వేసిన చాలా చోట్ల మిర్చి పంటకు నల్లి వచ్చి దిగుబడి తగ్గి రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే రాజు అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల గోస పట్టదా అని అన్నారు. మిర్చి పంట క్వింటాకు రూ.25 వేల ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా క్వింటాకు రూ.12 వేలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీస మద్దతు ధర రూ.25 వేల రూపాయలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పండించిన సన్నధాన్యానికి బోనస్ రూ.500 ఇస్తామని చెప్పి కొంతమేరకు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జల్లే జయరాజు, చాగంటి కిషన్, నీరుటి జలంధర్, సోమారపు ఎల్లయ్య, ముద్రగోల శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ విశ్వవిద్యాలయ అభివ ృద్ధికి క ృషి చేయండి



కర్నూలు పల్లె వెలుగు . రాయలసీమ విశ్వవిద్యాలయ అభివ ృద్ధికి అధిక నిధులు కేటాయించాలని బుధవారం ఉన్నత విద్యమండలి చైర్మన్ మధుమూర్తి ని కలిసిన రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, బి సి విద్యార్థి యువజన సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యప్రకాష్ లు మాట్లాడుతూ విశ్వవిద్యాలయములో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపచేయాలని, వారికి జీతాలు పెంచాలని అన్నారు.అంతే కాకుండా ప్రభుత్వం రాయలసీమ విశ్వవిద్యాలయానికి అరకొర నిధులు కేటాయించడం వలన విశ్వవిద్యాలయం అభివ ృద్ధికి నోచుకోవడం లేదని అన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలో నిబంధనలు పాటించని బి ఇ డి కళాశాలల పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, విశ్వవిద్యాల యంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లో నిర్మాణ దశలో ఉన్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల తనిఖీ

**ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**



కర్నూలు పల్లె వెలుగు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లో నిర్మాణ దశలో ఉన్న ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను పరిశీలిం చేందుకు ఆయా విభాగపు హెచ్ఓడిలతో కలిసి జనరల్ సర్జరీ, అనస్తీసియా, జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ తదితర విభాగపు వైద్యులు మరియు ఇంజనీర్లతో కలిసి సందర్శించారు. అనంతరం బిల్డింగ్ మాస్టర్ ప్లాన్ మరియు కన్స్ట్రక్షన్ వర్క్ మరియు పలు అంశాలకు సంబంధించిన ఇంజనీర్లతో ఆరా తీశారు. నిర్మాణ దశలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతుంది అని సంబంధించిన ఇంజనీర్లను అడిగారు, త్వరలో పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు.ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి తక్షణ ఆరోగ్య సేవలు అందజేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, డా.సీతారామయ్య, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, కెఎంసి వైస్ ప్రిన్సిపాల్, డా.హరిచరణ్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.శివబల నగంజన్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ హెచ్వోడి, డా.రామ్ శివ నాయక్, అనస్తీసియ హెచ్ఓడి, డా.విశాల, ఏపీఎంఎస్ఐడిసి డిఈ, కరీముల్లా, ఎలక్ట్రికల్ డిఈ, జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆయుష్ మందిర్ లో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమం తనిఖీ

**జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు**

కర్నూలు పల్లె వెలుగు .....పత్తికొండ కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య ఆయుష్ మందిర్ లో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్. రఘు తనిఖీ చేశారు, అనంతరం మాట్లాడుతూ వడ దెబ్బ లక్షణాలు - మరియు ప్రథమ చికిత్స గురించి అవగాహనా కల్పించాలని వైదధికారి కి సూచంచినారు, ఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉషో?గ్రతను నియంత్రించే కేంద్ర మం డల నాడి వ్యవస్థ దెబ్బ తినడం వలన వడదెబ్బ వస్తుంది. శరీర ఉషో?గ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40% మరణాలు సంభవిస్తాయి. ఇది చాల ప్రమాదకరమైనది. వేసవి కాలములో సాధారణ%శీ%గా అపాయానికి గురి చేసేది వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంది. కనుక వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందించాలి. లక్షణాలు ః 1.తలనొప్పి 2.తలతిరగడము 3.నాలిక ఎండి పోవడము/ పిడచ కట్టుకుపోవడము /చెమట పట్టుకుండుట. 4.ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం 5. మగత కలవరింతలు 6. ఫిట్స్ 7. పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి. కారణాలు ః 1. శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం 2. శరీరం ఎక్కువ ఉషా?న్ని కోల్పోవడము. చేయవలసిన పనులు :- 1.వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి. 2. అతని శరీరం పై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి. 3.ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్నితుడిచి, చల్లని గాలి తగిలేలా చూడాలి. 4.రోగస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు మరియు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్. యస్ - ద్రావకాన్ని త్రాగించాలి. అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు. స్ప ృహ కోల్పోతే మాత్రము సమయం వ ృధా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి.వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ఉదా: హెూటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు, రైతులు, నిర్మాణపనులు, ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు, రోడ్డుప్రక్కన వ్యాపారం చేయు చిరువ్యాపారులు మరియు ఎండలో ప్రయాణం చేసేవారు. గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు. ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధిక జాగ్రతలు తీసుకోవాలి. అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదా: గుండెజబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహము కలవారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు.సాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గ%శీ%. నుండి 4 గం. వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి. వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి, నల్లని వస్త్రాలు ధరించకూడదు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయి. అది విషమ పరిస్థితి కి దోహదం చేస్తుంది. కనుక ఆల్కహాల్ సేవించరాదు.ఇంటి గదులు ఉషో?గ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలను వాడి వేడిని తగ్గించవచ్చును. ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్లు వాడాలి.వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థుతలలోమండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్ ని వెంట తీసుకోని వెళ్ళాలి. వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం/సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదు. వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చుటంలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదు.ఈ కార్యక్రమంలో వైదధికారి సుజాత , వైద్య సిబ్బంది కరుణ, చముండే శ్వారి, ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాల్ పల్లి జిల్లా న్యూస్ పల్లె వెలుగు మార్చి 5** జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన టీ.ఎస్.జె యు నేతలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్కూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రం చుట్టూ పోలీస్ బలగాలతో బందోబస్తు పసర ఎస్సై కమలాకర్



**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 5 పల్లె వెలుగు** గోవిందరావుపేట మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న ద ృష్ట్యా , పై అధికారుల. ఆదేశాల మేరకు పసర , ఎస్ఐ కమలాకర్ , పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి, కళాశాల చుట్టూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, పరీక్ష కేంద్రానికి చుట్టూ 100 మీటర్ల బయట , జన సమూహం లేకుండా భారీ భద్రత చేపట్టారు, పరీక్షా కేంద్రంలోకి వెళ్లి విద్యార్థులను , సెల్ ఫోన్లు, చేతి గడియారాలు, లాంటి పరికరాలు లోనికి తీసుకొని వెళ్లకుండా , చెక్ చేసి పంపించారు, పరీక్ష కేంద్రం వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ , ప్రత్యేక దృష్టి సారించారు, ముందస్తు గా, గ్రామంలో జిరాక్స్ సెంటర్లు , మూయించారు, పరీక్షా కేంద్రం వద్ద పసర సెకండ్ ఎస్ఐ ఎర్రయ్యగారు, పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు స్థానిక ఎమ్మార్వో స ృజన్ కుమార్ గారు పరీక్షా కేంద్రంలో , తనిఖీలు చేశారు,




# కష్టాలు పేదరికం పోవాలంటే విద్య ఒక్కటే రాజమార్గం కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు 5** కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల బాధ్యతలను చూసే కుటుంబ సభ్యులు, సంరక్షకుల సేవలు అభినందనీయం, ఆదర్శనీయం కరోనా బాధిత పిల్లలకు ప్రేమా ఆప్యాయతలను పంచి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరే విధంగా మనమంతా క ృషి చేయాలి ప్రతి మనిషికి కష్టాలు వస్తాయని వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగితే విజయం సాధ్యం కష్టాలు, పేదరికం పోవాలంటే విద్య ఒక్కటే రాజమార్గం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కరోనాతో చనిపోయిన కుటుంబాల పిల్లలకు ప్రేమా ఆప్యాయతలను పంచి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరే విధంగా మనమంతా క ృషి చెయ్యాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశ మందిరంలో జిల్లా ఐసిడియస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య స్కీమ్ కింద స్పాన్సర్షిఫ్ ప్రోగ్రామ్ ద్వారా కరోనా బాధిత పిల్లలతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మిషన్ వాత్సల్య పథకం ద్వారా సాయం పొంది బాగా చదువుకుంటున్నామని, మాకు ఎటువంటి ఇబ్బందులు లేవని, కాని మాకు అప్పుడప్పుడు చనిపోయిన తల్లిదండ్రులు గుర్తుకొస్తున్నారని బాధిత పిల్లలు కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి భాధా హ ృదయంతో పిల్లలను దగ్గరికి తీసుకుని ధైర్యం చెప్పారు. ప్రతి ఒక్కరిని పలకరించి ఏమి చదువుచున్నారు, మీ కుటుంబ సభ్యులు బాగా చూసుకుంటున్నారా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకుని బాగా చదువుకోవాలని పిల్లలకు జిల్లా కలెక్టరు హితవు పలికారు. బాధిత పిల్లలకు కుటుంబ సభ్యులకు, సంరక్షకులకు జిల్లా కలెక్టరు ఆశీస్సులను అందజేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కరోనా బాధిత పిల్లల పట్ల ప్రేమా ఆప్యాయతలను పంచి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరేవరకు జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కరోనా మహమ్మారి వలన కొందరికి తల్లి, మరికొందరికి తండ్రి, మరి కొందరికి తల్లిదండ్రులు కోల్పోయిన వారు ఉన్నారని ఇది బాధాకర సంఘటనని, మనమంతా అండగా ఉండి వారిని ముందుకు తీసుకువెళ్ళే బాధ్యతను తీసుకోవాలని అన్నారు. బాధిత పిల్లలకు, ఇతర అవసరాలు కలిగిన పిల్లలకు పౌష్టికాహారం, విద్య, చదువు కునుటకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా జిల్లాలో 358 మందికి నెలకు రూ.4 వేలు రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికీ ఏడాది పూర్తయిందన్నారు. ఈ పథకం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని, అయినా కూడా చదువులు పూర్తయి ఉన్నత స్థితికి చేరేవరకు జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంటుందన్నారు. ఈ రోజు తల్లితండ్రులు ఉన్నను కొంతమంది పిల్లలు పాఠశాలలకు వెళ్ళలేక పోతున్నారని, మీకు తల్లితండ్రులు లోటు ఉన్నను బంధువులు, సంరక్షకులు సహకారంతో చదువు కుంటున్నారని మీరే అటువంటి వారికి ఆదర్శనీయం అన్నారు. కష్టాలను, పేదరికాన్ని జయించాలంటే విద్య ఒకటే మార్గమని, కష్టాలను చూసి క ృంగిపోకుండా ధైర్యంతో ముందుకు సాగి విద్యను అభ్యసిస్తే భవిష్యత్తు



బంగారు బాట అవుతుందని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసిఐడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, జిల్లా ఐసిడియస్,జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం సిబ్బంది, భాధిత పిల్లలు, వారి కుటుంబ సభ్యులు, సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.



# "స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్లో 80 శాతం వైద్య సేవలు" అందుబాటులోకి....



**కర్నూలు పల్లె వెలుగు** ...కర్నూల్ నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు నెలకొల్పిన "స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్" యందు 80 శాతం వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ూ% మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె . చిట్టి నరసమ్మ , క్యాన్సర్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ కె. ప్రకాష్ లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాన్సర్ చికిత్సకు ఉపయోగించే అత్యాధునిక పరికరం "లీనాక్ మిషన్" కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఓపి సేవలు, ఇన్ పేషెంట్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, మరికొన్ని ఆపరేషన్ థియేటర్ పరికరాలు రావాల్సి ఉందని అవి వచ్చిన వెంటనే త్వరలో ఆపరేషన్ థియేటర్ సేవలు కూడా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని వారు తెలిపారు.




# 5 వ రోజు జిల్లాలో కొనసాగుతోన్న మహిళా సాధికారిత వారోత్సవాలు

### జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో కళాశాలలు, పాఠశాలలో మహిళా విద్యార్థినిలకు చిత్రలేఖనం ( పెయింటింగ్ ) పోటీలు.



**కర్నూలు పల్లె వెలుగు** అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా "మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలోని ఆయా పోలీసుల ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాలల్లో మహిళ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు కర్నూలు మహిళా పియస్ పోలీసులు కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల విద్యార్థినులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. మహిళా చట్టాలు , ఫోక్సో యాక్ట్ , సామాజిక మధ్యమాలు మరియు సైబర్ క్రైమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీసు సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీసు అధికారులు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

# ఎం.కె. ఫైజీ అరెస్టును ఖండిస్తూ నిరసన...

**పల్లె వెలుగు వెలుగోడు:**మంగళవారం ఢిల్లీలో ఎస్ డి పి ఐ జాతీయ అధ్యక్షులు ఎం.కె. ఫైజీ గారిని అకారణంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ( ఈ డి ) పోలీసులు అరెస్టు చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, వెలుగోడు మదీనా సెంటర్లో ఎస్డిపిఐ నాయకుల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఎం.కె. ఫైజీ అరెస్ట్ రాజకీయ కక్షతోనే జరిగిందని, ప్రజాస్వామ్య విలువలను కించపరిచే చర్యగా దీనిని అభివరి?ంచారు. ఎస్ డి పి ఐ నాయకులను అరెస్టు చేసినంత మాత్రాన ఎస్డిపిఐ పార్టీని ఆపలేరని ప్రతి కార్యకర్త ఒక నాయకుడిగా ఎదిగి బిజెపి మత తత్వ ఎజెండా కు వ్యతిరేకంగా పోరాడతారని తెలిపారు.ఎస్ డి సి ఐ శ్రీశైలం అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో విభిన్న స్వరాలను అణిచివేయాలనే కుట్రలో భాగంగా ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఎం.కె. ఫైజీ గారు ఎప్పుడూ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడే నాయకులు. అకారణంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చ. ఈ వ్యవహారంలో ప్రభుత్వం తన అసలు రంగును బయటపెట్టుకుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్డిపిఐ అసెంబ్లీ కార్యదర్శి షేక్ తౌఫిక్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# బహిరంగంగా ఓపెన్ ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరుగుతున్నా పట్టించుకోని అధికారి లేడు. డివైఎఫ్ఐ



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు పత్రిక మార్చి:5** ప్రొద్దుటూరు పట్టణంలో బహిరంగంగా విచ్చలవిడిగా ఓపెన్ ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జురుగుతుంటే అధికారులు ఎక్కడా పట్టించుకోకపోవడం దారుణం అని %ణ్ఖీ×% ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ లు తెలిపారు.బుదవారం నాడు ప్రొద్దుటూరు కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అధికారుల కనుసన్నల్లో ఓపెన్ ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ విచ్చలవిడిగా జరుగుతుందని దానికి నిదర్శనం ప్రొద్దుటూరు ఓపెన ఇంటర్ ఎగ్జామ్స్ పరీక్షా కేంద్రాల వద్ద దొరికిన కాపీ స్లిప్పులే నిదర్శనం అన్నారు.అధికారులతో స్టడీ సెంటర్ల యాజమాన్యాలు ప్యాకేజీ మాట్లాడుకొని డైరెక్టు పరీక్షా కేంద్రంలోని కాపీలు జరుగుతున్నాయని,వారే కాపీలు అందిస్తున్నారని అన్నారు.డిఇఓ పటిష'ంగా పరీక్షలు నిర్వహిస్తామని అనేది పెపర్ ప్రకటనలకే పరిమితం అని అది ఆచరణలో కాదని అన్నారు.జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని ప్రొద్దుటూరు లో జరుగుతున్న మాస్ కాపీయింగ్ నీ అరికట్టాలని కోరుతున్నామని అన్నారు.సమావేశంలో పట్టణ నాయకులు శ్రీను పాల్గొన్నారు.

# చెత్త రహిత పట్టణానికి ప్రజలు సహకరించాలి.

### ఎస్ బేబీ. మున్సిపల్ కమిషనర్.




**నందికొట్కూరు మార్చి 5 పల్లె వెలుగు** నందికొట్కూర్ పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కార్మికుల క ృషికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అందుకు ప్రజలు బయట విచ్చలవిడిగా చెత్త పారే వేయకుండా, బహిరంగ మల మూత్ర విస్త ృతం చేయకుండా పబ్లిక్ మరియు కమ్యూనిటీ టాయిలెట్లను వాడుతూ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ పట్టణ ప్రజలను కోరారు. బహిరంగంగా విచ్చలవిడిగా చెత్తాచెదారం వేసి, బహిరంగ మలమూత్ర విసర్జన చేసిన వారిపై జరిమానా విధించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. చెత్త రహిత పట్టణం కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని ఆమె కోరారు.

# నాణ్యమైన గుణాత్మక విద్యను అందడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం...!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, చీప్ బ్యూరో మార్చి 5 : పల్లె వెలుగు** జీవో 117 ఉపసంహరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందడమే కాకుండా.. వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జీవో 117 ఉపసంహరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే.. సన్నాహక మార్గదర్శకాలపై.. క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ, నివేధికల సమర్పణ తదితర అంశాలపై... సంబంధిత విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష%% సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. 2 నెలల పాటు క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత శాఖల అధికారులు, పాఠశాలల అభివ ృద్ధి కమిటీ ప్రతినిధులల్లి, పలువురు మేధావులతో అధ్యయనం చేలాట్టడం జరిగిందన్నారు. సంబందిత అధ్యయనానికి సంబంధించిన నివేదిక రిపోర్టును పరిగణలోకి తీసుకుని.. ప్రభుత్వం సూచించిన ప్రమాణికాల ఆధారంగా జిల్లాలోని పాఠశాలలలో కొంత మార్పును చేయడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత కొత్తగా జారీచేసే జీవో ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కాగా.. జీవో 117తో ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని పలువురు ఉపాధ్యాయులు, మేధావులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదించారు. శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్లో ప్రీప్రైమరీ 1, 2 తరగతులు ఉంటాయి. వీటిని మహిళా, శిశు సంక్షేమ శాఖ నడుపుతుంది. ఫౌండేషనల్ స్కూల్లో ప్రీప్రైమరీ 1, 2, 1-2 తరగతులుంటాయి. బేసిక్ ప్రైమరీ స్కూల్లో ప్రీప్రైమరీ 1, 2, 1- 5 తరగతులు ఉంటాయి. మోడల్ ప్రైమరీ స్కూల్లోనూ ప్రీప్రైమరీ 1, 2, 1-5 తరగతులుంటాయి. వీటిలో ప్రతి తరగతికి ఒక్కో టీచర్ చొప్పున ఉంటారు. ఉన్నత పాఠశాల్లో 6-10 తరగతులుంటాయి. ఇక ప్రాథమిక పాఠశాలల్లో వేటిని మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మార్చాలో గుర్తించేందుకు మండల స్థాయి, క్లస్టర్ స్థాయిలో కమిటీలను నియమించడం జరిగిందిన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీ వార్డుల్లో ఈ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకురవడం జరుగుతోందన్నారు.





ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే అక్కడి తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మారుస్తారు. ఈ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 60, అంతకంటే ఎక్కువ ఉంటే ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 30 నుంచి 60 మధ్యలో ఉంటే బడిని పరిశీలించి నిర?యం తీసుకుంటారన్నారు. అంతేకాకుండా కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపులోనూ మార్పులు చేయనున్నారున్నారు. జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల స్థానంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు నిర్వహణలోకి వస్తాయి తప్ప.. ప్రాథమిక పాఠశాలల తరగతులు మారుతాయే తప్ప ఆ పాఠశాలలను మూసివేసి ప్రసక్తి వుండదన్నారు. ఈ అంశాన్ని గుర్తుంచుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు పూర్తిస్థాయి వివరణలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తీసుకోనున్న 117 రద్దు ద్వారా... అన్ని పాఠశాలలకు మంచి భవిష్యత్తు వుండనుందన్నారు. మంచి వాతావరణం, ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణం, అనుకూలమైన మౌలిక సదుపాయాలు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా గుర్తించాలన్నారు. జిల్లాలో బేసిక్ ప్రైమరీ పాఠశాలలను ప్రమోట్ చేస్తున్నారంటే... అందుకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలన్నారు. పిల్లల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకుని.. మనం తీసుకునే నిర?యాలు పిల్లలను నాణ్యమైన విద్యకు దగ్గర చేసే విధంగా ఉండాలన్నారు. పాఠశాల అభివ ృద్ధి కమిటీలు, మండల సమాఖ్య సభ్యులతో కులంకుశంగా మాట్లాడితేనే... సరైన నిర?యాలు బయటకు వస్తాయన్నారు. ప్రతి మహిళా సమాఖ్య సభ్యురాళ్లు కూడా దాదాపు తల్లుల బాధ్యతను పోషిస్తుంటారు కవట్టి.. పిల్లల ఆలనా పాలనా.. చదువు సంధ్య అనేవి ఆయా గ్రామాల్లోని కంటే తల్లులకే బాగా తెలుసునని గుర్తు చేశారు.

విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందేంచే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను ఉపసంహరించే యోచనలో ఉందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును ద ృష్టిలో ఉంచుకునే.. అందరి అభిప్రాయాలను పరిగాణలోకి తీసుకుని విలువైన, న్యాయబద్ధమైన నిర?యాలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శంషీరుద్దున్, మండల విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
గురువారం 06-03-2025

# రేషన్ బియ్యం పట్టివేత



మైదుకూరు పల్లె వెలుగు పత్రిక మార్చి:5 గోపవరం మండలం శ్రీనివాసపురం సమీపంలో రేషన్ బియ్యం స్వాధీనం మైదుకూరుకు చెందిన సూరిశెట్టి ప్రసాద్ కు చెందిన రేషన్ బియ్యం గా గుర్తింపు అక్రమ రైస్ తరలించడంలో సిద్ధహస్తుడు ... ఆ నియోజకవర్గంలో ఏ ఆ పార్టీ అధికారంలో ఉన్న..... ఆ పార్టీ నాయకులు అధికార యంత్రాంగం దాసోహం ఏం మాయ చేసాడో.... కానీ ఇతను ఆడింది ఆటా పాడింది పాట ..... మైదుకూరు నుండి చెన్నైకి తరలిస్తున్న 700 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు... సదరు వ్యాపారి లేవి కాంట్రాక్టర్ ముసుగు లొ అక్రమంగా బియ్యం తరలించేందుకు.... ముందుగానే ప్రణాళిక లో బాగంగా దక్కించుకున్న వైనం ..... బియ్యం శాంపిల్స్ తీసిన పంపీన అదికారులు ల్యాబ్ అధికారులు నికర్షగా పరిశీలిస్తారో లేక యధా రాజా తధా ప్రజా అంటారో వెయ్ టూ అండ్ శీ .

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలో ఘనంగా నిర్వహించాలి రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



ఏలూరు, చీప్ బ్యూరో మార్చి, 5: పల్లె వెలుగు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8 న ప్రకాశం జిల్లా మార్కాపురంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్యుల చాంబర్ నుండి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ముందస్తు ఏర్పాట్లపై ఆమె సమీక్షా సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా "లక్ పతి దీదీస్" అనే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు వంద మంది మహిళా ఎంట్రెప్రెన్యూర్లను ముఖ్య మంత్రి సత్కరించనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద చేనేత మహిళా కళాకారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించబోతున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాళ్లను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద దాదాపు 1300 మంది అర్హులైన మహిళలకు రూ.1,300 కోట్ల మేర రుణాలను అందచేయనున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో ఆరోజు, పార్లమెంట్ సభ్యులను స్థానిక శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధుల్లో ఆధ్వర్యంలో పై కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు.

ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కానారేన్స్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హాజరయ్యారు

# సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం మార్చి 5 పల్లె వెలుగు లోక కల్యాణం కోసం దేవస్థానం (05.03.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర?మిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామ ృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శు ద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.

కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన నిర్వహించిన.. డాక్టర్ చాయేంద్ర కుమార్



రుద్రవరం ప్రతినిధి మార్చి 5 పల్లె వెలుగు: ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై బుధవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఛాయేంద్ర కుమార్ ,( స్టేట్, పి.ఏం.యు సమగ్ర శిక్ష) మాట్లాడుతూ జీవితం చాలా విలువైనది, అందమైనదని, జీవితాన్ని అందంగా మార్చుకోవాలంటే విద్య అనేది చాలా ముఖ్యమైనదని, ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా బాగా చదువుకుంటూ ఉన్నత స్థానానికి వెళ్లాలి అని విద్యార్థులకు సూచించారు. అలాగే విద్య మన జీవిత ప్రయాణంలో మరియు వ్యక్తిగత జీవితాన్ని పదును పెట్టడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, విద్య అనేది విమర్శనాత్మక ఆలోచనకు సహాయపడుతుందని, పదజాలాన్ని మరియు సానుభూతిని పెంచుతుందని తెలిపారు. ఈ ఆధునిక యుగంలో, అంతరాయం ఎక్కువగా ఉన్న చోట, పఠన అలవాటును అందించడం వల్ల విద్యార్థులకు విద్యా, విజయం మరియు వ్యక్తిగత వ ృద్ధికి అవసరమైన నైపుణ్యాలు లభిస్తాయని తెలిపారు. గురువుల్ని, పెద్దల్ని, తల్లిదండ్రులను గౌరవించడం, మంచి విద్యను అభ్యసించడం వంటి వాటి ద్వారా విద్యార్థి ప్రపంచం గురించి వారి జ్ఞానాన్ని విస్తరిస్తరించుకోవచ్చని తెలిపారు. మంచిగా చదవడం, స ృజనాత్మకతకు కీలకమైనదిగా కూడా పనిచేస్తుంది, ఊహ మరియు చాతుర్యాన్ని ప్రోత్సహిస్తుంది. జి. సి. డి. ఓ సువర్చల మేడం మాట్లాడుతూ నిరంతరం అధ్యయనం చేయటం, ఏకాగ్రతతో



చదువుతూ మెదడుకు వ్యాయామం చేపిస్తూ, మనలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని, బాగా చదివి మనం చదివే స్కూల్కు, హాస్టల్ కి, మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కాలువలు ఆక్రమిస్తే ఉపేక్షించొద్దు.



## కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి చీప్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు: నగరపాలక సంస్థ పరిధిలో ఎవరైనా చెరువులు, కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించవద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని పాన్ చెరువు, గణేష్ లేఔట్, సాయి విషు? లేఔట్, జన చైతన్య లేఔట్, అన్నమయ్య మార్గం రోడ్డు తదితర ప్రాంతాలను డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునిక ృష?, హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందఠరేగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా పాన్ చెరువులో అనధికార నిర్మాణాలు చేస్తున్నారని, పలు లే ఔట్లలో కాలువలు ఆక్రమించినట్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నగరంలోని చెరువులు, కుంటలు, కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తున్నారని వారిని గుర్తించి జరిమానాలు విధించాలని ఆదేశించారు. అలాగే నగరంలో పలు డ్రెయినేజీ కాలువలపై అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ వాహనం వెళ్లేలా చూడాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య , సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఎస్.ఈ .క ృషా?రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి సేతు మాధవ్, డిసిపి మహాపాత్ర, ఏసిపిలు బాలాజీ, మూర్తి , డి.ఈ.రమణ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.





# కొత్తగా ఫారెస్ట్ టోల్ ప్లాజా విధానాన్ని అమలు చేస్తున్నాం : డీఎఫ్ఓ

## పసర తాడ్వాయి చెక్ పోస్ట్ లో కూడా వాలెట్ టోల్ ప్లాజా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని అమలు చేస్తాం : డీఎఫ్ఓ రాహుల్ కిషోర్

ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 5 పల్లె వెలుగు ములుగు జిల్లా అభయారణ్యంలో వాలెట్ టోల్ ప్లాజా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని అడవి శాఖ ప్రవేశపెట్టనుంది. మొట్టమొదట ఎటునాగారం రేంజ్ పరిధిలో ప్రవేశ పెట్టడానికి అధికారులు ముందుకు వచ్చారు. ఫాస్ట్ ట్రాక్ విధానంతో నిరంత పరిరక్షణ అక్రమ రవాణా అడ్డుకట్ట వేయవచ్చు అని డి ఎ ఎఫ్ ఓ రాహుల్ తెలిపారు. ఫాస్ట్ ట్రాక్ విధానం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వన్య ప్రాణుల రక్షణకు ఆవాస అభివ ృద్ధికి ఖర్చు చేయడం జరుగుతుంది ఇదే విధానాన్ని పసర తాడువాయి రేంజి పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ లను కూడా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని వెహికల్ స్కాన్ విధానాన్ని కూడా అమలు చేస్తామని డీఎఫ్ఓ రాహుల్ కిషోర్ తెలిపారు. ఏటూరు నాగారం చెక్ పోస్ట్ ఇంతకుముందు వాలెట్ కనెక్ట్ సిస్టం ఉండేది. ఇప్పుడు ఐసిఐసిఐ బ్యాంక్ ఫాస్ట్ ట్రాక్ కన్వర్ట్ చేయడం జరిగింది. అతి త్వరలో పసర చెక్ పోస్ట్ కూడా ఫాస్ట్ ట్రాక్ విధానం త్వరలో చేయడం జరుగుతుంది. తాడువాయి రేంజి పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ ను కూడా వాలెట్ టోల్ ప్లాజా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒకటి రెండు నెలల్లో రెండు రేంజి పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ లను కూడా ఫాస్ట్ ట్రాక్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుంది. ఈ ఒక్క రేంజి పరిధిలో ఉన్న లోకల్ వెహికల్ యజమానులు వెహికల్ నంబర్లను వారి వారి రేంజ్ ఆఫీసర్లకు రాసి ఇవ్వాలి.లోకల్ తిరిగి వారి నంబర్లు నా సిస్టంలో ఉంటాయి. లోకల్ వాళ్లు తిరిగేవారికి ఎలాంటి టోల్ ఫీజు పడదు. బయట నుండి వచ్చే వెహికల్ వారికి మాత్రమే టోల్ ఫీజు చెల్లించవలసి వస్తుందని రాహుల్ కిషోర్ వాహన యజమానులకు తెలియజేశారు

# పరిపాలనా భవనంలో జెఎన్‌డియు వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ పరిపాలన భవనంలో ఎస్టాబ్లిష్ మెంట్ ఆకస్మితిక తనిఖీ!



అనంతపురం పల్లె వెలుగు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సుందర్రావు బుధవారం ఆకసితిక తనిఖీ చేపట్టారు. కార్యక్రమంలో పలువురు సెలవు లో ఉండడం పై ఆరా తీ శారు. విధులకు ఆ టంకం కలిగేలా అందరికీ ఒకేసారి సెలవు ఎలా మంజూరు చేశారని రిజిస్టార్ ప్రశ్నించారు.

# స్వచ్ఛ కుప్పం అవగాహన కార్యక్రమం






కుప్పం, పల్లె వెలుగు మార్చి 5 చిత్తూరు జిల్లా కుప్పం మండలంలోని కుప్పం డిగ్రీ కళాశాలలో స్వఛ్ఛ కుప్పం అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వఛ్ఛ కుప్పం కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఐఇసిలో ఇంటెన్షిప్ అవకాశాన్ని విద్యార్థులకు కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా విద్యార్థులు వ్యర్థ రహిత పరిశుభ్రమైన నగరంగా కుప్పంను తీర్చిదిద్దడంలో పాలు పంచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి సుధారాణి, ఐఇసి కోఆర్డినేటర్ లావణ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ బాధ్యత తల్లిది.. సి డి పి వో

బనగానపల్లె మార్చి 5 పల్లె వెలుగు పిల్లల సంరక్షణ బాధ్యత తల్లిదని బనగానపల్లె శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ ఉమామహేశ్వరి పేర్కొన్నారు. బనగానపల్లె పట్టణంలోని అంగన్ వాడి ఆరవ సెంటర్లో గరవేతులు బాలింతలకు బుధవారం ఈ థీమ్ సంఖ్య మరియు స ృజనాత్మకత దినోత్సవం లో భాగంగా మేధావివ ృద్ధి మరియు గణితాభి వ ృద్ధి ఎలా ఉన్నది. ఆటలు పాటలు కబుర్లు, కథల ద్వారా పిల్లలు నేర్చుకున్న వాటిపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గరవేతులు బాలింతలు పిల్లల సంరక్షణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందఠరేగా సిడిపిఓ ఉమామహేశ్వరి, సూపర్వైజర్ చిట్టెమ్మ, వారు మాట్లాడుతూ తక్కువ బరువు ఉండటం వల్ల పిల్లలు అనారోగ్యం గురవుతారని, పిల్లలు తక్కువ బరువు ఉండకుండా చూసుకునే బాధ్యత ప్రతి తల్లిది అన్నారు. గరవేతులు ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర?మైన, ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని తెలిపారు పిల్లలు బరువు తక్కువ ఉండటం వల్ల బుద్ధిమాధ్యం కంటి చూపు లోపం తదితర అనారోగ్యం గల పిల్లలు జన్మిస్తారన్నారు, కావున ఆరోగ్యవంతమైన పిల్లలు జన్మించాలంటే. ప్రభుత్వం ఇస్తున్న పౌష్టిక ఆహారం క్రమ తప్పకుండా తీసుకుంటే తల్లితోపాటు పిల్ల ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సంతోషంగా ఉంటుందని వారు తెలిపారు, గరవేతులు డాక్టర్ చెప్పే సలహాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆయా చిన్నమ్మ ఏ,ఎన్,ఎం. నాగేశ్వరి,గరవేతులు బాలింతలు పాల్గొన్నారు



## నమోదు చేసుకోని రైతులు నమోదు చేసుకోండి

### - మండల వ్యవసాయ అధికారి కె మహేష్



**కొత్తపల్లి: పల్లె వెలుగు:** రైతువిశిష్ట సంఖ్య కోసం నమోదు చేసుకొని రైతులు ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలని ఏఓ మహేష్ బుధవారం తెలిపారు. మండలంలో సుమారు 7 వేల మంది రైతులు ఉన్నారని తెలిపారు. వారిలో ఇప్పటివరకు 5993 మంది రైతులు పీఎం కిసాన్ నగదును పొందారని చెప్పారు. అదేవిధంగా 5530 మంది రైతులు రైతువిశిష్ట సంఖ్యకోసం నమోదు చేయించుకున్నారన్నారు. మిగిలిన వారు త్వరగా నమోదు చేయించుకోవాలని సూచించారు. తప్పకుండా రైతువిశిష్ట సంఖ్య కలిగిఉన్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్, అన్నధాత సుఖీభవ, ఇన్పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం వంటి పథకాలు వర్తిస్తాయని వెల్లడించారు. ఇంకా సొంత భూమి కలిగి ఉన్న రైతులు ఈ సంఖ్యకోసం వారి వివరాలను నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన.



**బేతంచెర్ల మార్చి 5 పల్లె వెలుగు:.** ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ ఫోటోలను తొలగించడం దారుణమని బుధవారం నాడు,మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బొల్లి మదిలేటి పద్ధతి రామసుబ్బయ్య, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ దస్తగిరి తీవ్రంగా ఖండించారు.అందులో భాగంగా బుధవారం నాడు బేతంచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి ప్రక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర,నల్ల బ్యాడ్జీలు ధరించి,నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భూస్థాపితం చేయాలని,దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని వారు ఖండించారు చర్చిలపై, మసీదులపై దాడులు చేస్తూ,అన్నదమ్ముల వలే ఉన్న దళితులను విడదీయాలని చూస్తుందని వారు విమర్శించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,భగత్ సింగ్ ఫోటోలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహాసభ జిల్లా అధ్యక్షులు కొప్పెర రాజేంద్ర, బనగానపల్లె మండల అధ్యక్షులు శివుడు, ఆనందరావు,సుధాకర్, స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వివాహమే శాపం అయ్యేనా?
## తండ్రి కత్తితో దాడి



**కుప్పం పల్లె వెలుగు: మార్చి 5** చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఓ తండ్రి కన్న కూతురిపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. తన కూతురు కౌసల్య ప్రేమ వివాహం చేసుకుందని కక్ష పెంచుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడు. పెద్దల సమక్షంలో కూతురిని, అల్లుడిని రాజికి పిలిచారు. అనంతరం కౌసల్య తండ్రి ఇద్దరిపై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ప్రేమజంటని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు
## టీకాలు వేయించుకోండి

### పశు వైద్యులు డాక్టర్ శివానంద్

**మహానంది,మార్చి 5పల్లె వెలుగు:** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలని పశు వైద్యులు డాక్టర్ శివానంద్ పేర్కొన్నారు.మహానంది మండలంలోని గాజులపల్లె,గోపవరం గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 1 నుంచి 30 వరకు చేపడుతున్నట్టు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల్లో పశు పోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి,వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.4 నెలల దూడ నుంచి పెయ్య దూడ,దున్న పిల్ల అనే తేడా లేకుండా పాడి గేదెలు,ఆవులు అన్నింటికీ గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకువాలని పాడి రైతులకు తెలిపారు.పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి, వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.



## ధృవపత్రాలు అధికారులకు అందించాలి



**కొత్తపల్లి: పల్లె వెలుగు:** ఎన్ హెచ్167-కె రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు వారి భూములకు చెందిన సరైన ధృవపత్రాలు అధికారులకు ఇవ్వాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. బుధవారం పెద్దగుమ్మడాపురం గ్రామంలో భూముల కోల్పోయిన రైతులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 16 మంది రైతులు 9 ఎకరాల భూమిని రహదారి నిర్మాణంలో కోల్పోతున్నారన్నారు. వారు అధికారులకు వారికి చెంది ధృవపత్రాలు ఇవ్వలేదని వాటిని అందిస్తే నష్టపరిహారం అందేలా చూస్తామన్నారు. రైతులు అపోహాలు వీడి పత్రాలు ఇచ్చి నష్టపరిహారం పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, సర్పంచు నక్కా విజయ్ కుమార్, వీఆర్వోలు మౌలాలి, శీను, రైతులు పాల్గొన్నారు.



## బురారెడ్డి పల్లెకు బిజెపి నాయకుడు అభిరుచి మధురాక



**దొర్నిపాడు మార్చి 5 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామంలో గురువారం గ్రామ ప్రజలు పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే మస్తాన్ స్వామి కందూర్ మహెూత్సవ కార్యక్రమానికి నంద్యాల జిల్లా బిజెపి నాయకుడు అభిరుచి మధు వస్తున్నట్లు టిడిపి నాయకుడు ,న్యాయవాదికాకర్ల రమేష్ చౌదరి తెలిపారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు చెందిన యువకుడు జాతీయ పార్టీలో గుర్తింపు పొంది నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు అభిరుచి మధు స్వగ్రామమైన బురారెడ్డి పల్లె గ్రామంలో గ్రామ ప్రజలు పెద్దల సహకారంతో నిర్వహించే మస్తాన్ స్వామి కందూరు కార్యక్రమానికి ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు మా ఆహ్వానం మేరకు వస్తున్న బిజెపి నాయకునికి స్వాగతం తెలుపుతున్నామన్నారు

## పండుగ వాతావరణంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




### మార్చి 8వ తేదీన భీమవరంలో కార్యక్రమంపర్పాటుకు సన్నాహాలులి. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణిలి...

**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు:** మహిళల ఆర్థిక సాధికారిత, భద్రతా, రక్షణ చర్యలు ఇనుమడించేలా సంబంధిత శాఖల సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి తెలిపారు.

బుధవారం అమరావతి నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎ. సూర్య కుమారీ ఇతర అధికారులు వీడియో కానారేన్స్ నిర్వహించారు. స్థానిక కలక్టరేటు వీడియో కానారేన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందరరేగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలని, స్థానిక ప్రజా ప్రతినిధులను, మహిళలని, ప్రముఖులను భాగస్వామ్యం చేసుకుంటూ విజయవంతంగా వేడుకలను నిర్వహించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర



ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మరియు మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను తెలియ జేయాలన్నారు.వివిధ రంగాలలో మంచి సేవలు అందించిన ఉత్తమ మహిళలను ఎంపిక చేసి వారికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించి, వారితో సందేశాలు ఇప్పించి మిగతా మహిళలకు సూర్తేని కలిగించే కార్యక్రమాలు చెప్పట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు.

వీడియో కానారేన్స్ లో జిల్లా ఐసిఐడియస్ అధికారి బి.సుజాత రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజలకు స్వచ్చమైన నీటిని అందించాలి.

### - ఎంపీడీవో మేరీ , తహసిల్దార్ ఉమారాణి



**కొత్తపల్లి: పల్లె వెలుగు** గ్రామాల్లో ఉన్న ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు ప్రజలకు స్వఛమైన నీటిని అందించాలని, నీటి కలుషితం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరిలు సూచించారు. బుధవారం మండలంలోని దుద్యాల గ్రామంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ముందుగా వాటర్ ప్లాంట్ నందు పరిశుభ్రత పాటిస్తున్నారా లేదా, ప్యూరిఫయ్యర్ చేసే టప్పుడు ఎంత మోతాదులో కెమికల్ వాడుతున్నారని ఆరా తీశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాల మేరకు ఆర్వో ప్లాంట్ల ను తనిఖీ చేసి నిర్వహకులు పాటించాల్సి జాగ్రత్తలు, సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు తగినంత మోతాదులో కెమికల్ వాడాలన్నారు. నీటి కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి నిర్వహకుడు స్వఛమైన నీటిని ప్రజలకు అందించాలి అన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. పరిశీలించిన రెండు ఆర్వో ప్లాంట్లలో ఎలాంటి సమస్యలు లేవని అన్ని సదుపాయాలు బాగా ఉన్నాయన్నారు. రాబోవు రోజుల్లో ఇదేవిధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఈ ఓ ఆర్డిడి. పార్థసారథి, పలువురు అధికారులు ఆర్వో ప్లాంట్ నిర్వాహకులు ఉన్నారు.


## రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించాలి.

### రైతు విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి.
### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.

**మహానంది,మార్చి 5 పల్లె వెలుగు::-** రైతులు రసాయనిక పురుగు మందుల వాడకాన్ని తగ్గించి,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..రైతులు వరి పంటకు అవసరమైన మేరకే యూరియా ఎరువులు వాడాలని,విచక్షణారహితంగా ఎరువులు వాడితే పంటను పురుగులు, తెగుళ్లు అధిక స్థాయిలో ఆశించే అవకాశం ఉందన్నారు.రబీలో పంట నమోదు చేయించుకున్న రైతులు మార్చి 6వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో, రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 నెంబర్లతో కూడిన రైతు విశిష్ట సంఖ్యను పొందాలన్నారు.భవిష్యత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉన్న రైతులకు మాత్రమే,వ్యవసాయ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని,రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.రైతులు సేంద్రియ,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని,భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, ఎరువులు వాడాలన్నారు.రైతులు తమ నేలను పరీక్షించుకోవడానికి ఏప్రిల్, మే నెలలు అనుకూలమైనవని, తప్పనిసరిగా తమ పొలాల్లోని మట్టిని పరీక్షించుకోవాలని తెలిపారు.ప్రతి రైతు నేషనల్ పెస్ట్ సర్వేలేన్స్ సిస్టమ్( %చీూూ ఖజూజూ%) యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని , తద్వారా పంటలో పురుగులు , తెగుళ్లు తెలుసుకోవడానికి, ఈ యాప్ చాలా ఉపయోగపడుతుందన్నారఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి,విఏఏ లక్ష్మీకాంత్, రైతులు పాల్గొన్నారు.



### ఆధునిక టెక్నాలజీలతో
## విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు:** నంద్యాల లోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల మరియు విజయవాడకు సంబంధించిన ఐమర్స్ సంస్థకు మధ్య మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ కుదిరింది. కళాశాల యొక్క ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ ఎం ఓ యు ద్వారా ఐమర్స్ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్ టెక్నాలజీస్ కు సంబంధించిన వివిధ రకములైన వర్క్ షాప్ లు, సెమినార్లు, హ్యాకతోన్స్ మరియు అనేక రకములైన ట్రైనింగ్స్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థులు మైనర్ మినీ మరియు మేజర్ ప్రాజెక్ట్స్ ఏ కాకుండా షార్ట్ టర్మ్ అండ్ లాంగ్ టర్మ్ ఇంటర్నెట్ షిప్స్ చేయొచ్చు అని తెలిపారు. ఐమర్స్ సంస్థకు ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తున్న సాయి సతీష్ మాట్లాడుతూ శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలతో ఎంఓయూ జరగడం చాలా సంతోషకరం అని తెలిపారు. ఈ ఎం ఓ యు లో భాగంగా తనతో పాటు తన సంస్థలో పనిచేసే ఎంతో అనుభవజ్ఞులైన ట్రైనర్స్ ద్వారా ఏఐఎంఎల్ కు సంబంధించిన లేటెస్ట్ టెక్నాలజీస్ లో పిల్లలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.

### సోదరుడి గురించి చెబుతూ తీవ్ర భావోద్వేగాలకు గురైన జయప్రద

ఇటీవల సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద సోదరుడు రాజబాబు తీవ్ర అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. రాజబాబు హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కాగా, రాజబాబు అస్థికలను తాజాగా రాజమండ్రి పుష్కర ఘాట్ లో కలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రద... రాజబాబు కుమారుడు సామ్రాట్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జయప్రద మీడియాతో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగాలకు గురయ్యారు. “నా సోదరుడు రాజబాబు పుట్టింది, పెరిగింది, చదువుకుంది ఇక్కడే... రాజమండ్రిలోనే. నేను రాజమండ్రికి ఎప్పుడొచ్చినా రాజబాబు తోడుగా వచ్చేవాడు. గత నెలలో (ఫిబ్రవరి 27) మమ్మల్ని వదిలేసి ఈ లోకం నుంచి వెళ్లిపోయాడు. మా జీవితాల్లో ఇక ఆయన లేనందుకు ఎంతో దుఃఖం కలుగుతోంది. ఆయన కుమారుడు సామ్రాట్ ను తీసుకువచ్చి... ఆయన పుట్టిన రాజమండ్రిలోనే అస్థికలను కలిపాం. ఆ పరమ శివుడు నా సోదరుడికి మోక్షం కలిగించాలని కోరుకుంటున్నాను” అని తెలిపారు.

## శ్రీశైలం హుండీల లెక్కింపు





**పల్లె వెలుగు** (06:03.2025) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,89,55,455 /-లు నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 16 రోజులలో (17.02:2025 నుండి 04,03,2025 వరకు) సమర్పించడం జరిగింది. ఈ నగదుతో పాటు 87 గ్రాములట500 మిల్లీగ్రాముల బంగారం, 5 కేజీల 850 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 885, యూఏఈ దిరమ్స్ 105, యూకే ఫౌండ్స్ 80, సింగపూర్ డాలర్లు -2, కెనడా డాలర్లు- 5 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మద్దతు ధరల అమలుకై సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా

### -జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పణ.



**నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు :** సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందరరేగా ప్రధాని మోడీ రాతపూర్వకంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, ప్రధానంగా రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు సి2ం50% ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర?యించి, చట్టబద్ధత కల్పించాలని, అన్ని రకాల రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందర భారీ టెంటు వేసి ధర్నాకు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు కూలీ సంఘం రాయలసీమ సాగునీటి సమితి, సిఐటియు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిలు మరియు వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు. ఈ సందరరేగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9న దేశ ప్రధాని మోడీ గారు ఢిల్లీలో రైతుల ఆందోళన వద్దకు వచ్చి క్షమించమని కోరి, రైతులకు అవసరమైన మద్దతు ధరల చట్టాన్ని అమలు చేస్తానని రాతపూర్వకమైన హామీ ఇచ్చి నేటి వరకు అమలు జరపకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఐక్యంగా ఎస్ కే యం ద్వారా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, మన జిల్లాలో వ రి ధాన్యంపండించిన రైతులు బస్తాకు వెయ్యి రూపాయల వరకు నష్టపోతున్నారని, మిర్చి ధర 21 వేల నుండి పదివేల రూపాయలకు పడిపోవడం వల్ల ఒక క్వింటా పైన 11 వేల రూపాయలు నష్టపోతున్నారని, స్వయంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గారి మార్కొాడే ద్వారా కందులు, జొన్నలు, మినుములు మొక్కజొన్నలు మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో సకాలంలో అమలు జరగకపోవటం వల్ల మధ్య దళారుల చేతుల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఉద్యానవన పంటలు ప్రధానంగా మామిడి పూత రాలిపోయి తీవ్రంగా నష్టపోయారనన్నారు. లక్షలాది మంది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు అప్పులు రద్దు చేస్తున్నారని, రైతులకు మాత్రం ఒక్క రూపాయి కూడా పంట రుణాలు రద్దు చేయడం లేదన్నారు. రైతాంగానికి అవసరమైన నాణ్యమైన, విత్తనాలు ఎరువులు సకాలంలో రాయితీగా అందక చేయక పోవడం వల్ల ప్రైవేటు వ్యాపారులు పిచ్చలవిడిగా రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. కావున రైతులందరూ రాజకీయాలకతీతంగా రైతాంగంపండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు, మరియుమద్దతు ధరలు అమలు చేసే వరకు పోరాడాలని మార్చి 10 వ తేదీ గుంటూరులో జరుగు రాష్ట్ర ధర్నాలు రైతులందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్ గారు, ఏ రాజశేఖర్ గారు, రాయలసీమ సాగునీటి సంఘం జిల్లా నాయకులు %.చీ% రెడ్డి గారు, రామచంద్రారెడ్డి గారు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆనంద్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మార్పు, సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ గారు మాట్లాడారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు లక్ష్మణ్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వరరావు, సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శులు టి. రామచంద్రుడు, వెంకటేశ్వరరావు, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ ఆయకట్టుకు విఘాతం కల్పించవద్దు.

### ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నీటిని నిలుపుదల చేయవద్దు

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు** ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల ఆపవద్దని, నీటి విడుదల ఆపితే కేసి కెనాల్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని, కేసి కెనాల్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. కర్నూలు – కడప జిల్లాల పరిధిలో కేసీ కెనాల్ ఆయకట్టు క్రింద రైతులు రభి సీజన్ లో సుమారు 90000 వేల ఎకరాలు పంట సాగుచేశారని, ఈ రబీ పంటలకు ఏప్రిల్ 30వ తేదీ వరకు నీరు అందించాల్సిన అవసరం ఉందని ఎంపీ శబరి అన్నారు.అయితే క ృషా?నదిలో నీటి ప్రవాహం తగ్గుతుందన్న కారణంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసి కాలువలో నీటి విడుదలను ఆ పాలనుకోవడం సరికాదని, రబీ సీజన్ పంట చివరి దశకు వచ్చిందని నీటి నిలుపుదల చేయడం వల్ల సాగు చేసిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆమె వివరించారు. కేసి కెనాల్ ఆయకట్టు రైతుల కష్టాలు ప్రభుత్వం ద ృష్టికి తీసుకొని పోతాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# కేసీ ఆయకట్టు సాగులో ఉన్న పంటలను కాపాడుతాం



### -జల వనరుల శాఖ మంత్రి నిమ్మల, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ తో మంత్రి ఫరూక్ భేటీ

### -కేసీ రైతుల సమస్యను వివరించిన మంత్రి ఫరూక్

**అమరావతి . మార్చి 05 . పల్లె వెలుగు :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు– కడప కెనాల్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపడతామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్ లో వివిధ రకాల పంటలను రైతుల సాగు చేశారు. ఈ పంటలన్నీ ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయి.అయితే కేసీ కెనాల్ కు సాగునీటి విడుదలను అధికార యంత్రాంగం నిలిపివేసింది. దీంతో పంటలు సాగు చేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న విషయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, కార్యదర్శి రామసుందర్ రెడ్డి, ఈఎన్ సి వెంకటేశ్వరరావు లకు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రైతుల పరిస్థితిని సమగ్రంగా మంత్రి ఫరూక్ వివరించారు. ఈ విషయంపై మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ లు ఉమ్మడి కర్నూలు జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కేసీ ఆయకట్టు లో పంటల పరిస్థితి,నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. కేసీ కింద ఆయకట్టు లో పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టులో సాగుచేసిన రైతులు ఆందోళన చేద్దాల్సిన అవసరం లేదని, పంటలను కాపాడేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.



# కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ...

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

### మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాలి.

### పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి.



**కర్నూలు పల్లె వెలుగు** ....కర్నూలు నగరంలోని కర్నూలు మూడవ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.పోలీసు సిబ్బంది సమస్య లను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.సీజ్ చేసిన వాహనాలను త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎవరైనా సమస్యల పట్ల పోలీసుస్టేష న్ ను ఆశ్రయించినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , కర్నూలు మూడవ పట్టణ పీఎస్ సిఐ శేషయ్య, ఎస్సై మన్మధ విజయ్ ఉన్నారు.



# ఐక్య విద్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గాయత్రి



**బనగానపల్లె. మార్చి 05 .పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో హరే క ృష? మూమెంట్ ఐక్య విద్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కోవెలకుంట్ల కు చెందిన గాయత్రి ఎన్నికయ్యారని చైతన్య క ృష? దాస తెలిపారు. వారు మాట్లాడుతూ హిందూ ధర్మం పైన ఆధ్యాత్మికంగా యువతకు భగవద్గీత పైన అవగాహన కలిగిస్తూ ప్రతిరోజు వారికి చదువుతోపాటు విలువలను ,ఆధ్యాత్మికతను నేర్పిస్తూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న సందరరేగా విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు గాయత్రి ని అభినందించారని వారు తెలిపారు.అదేవిధంగా హరే క ృష? భక్తులు మాట్లాడుతూ ఈ హర్షభరితమైన క్షణంలో మీకు మనఃపూర్వక అభినందనలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు" గెలుచుకోవడం వెనుక ఉన్న మీ అచంచలమైన శ్రమ, అంకితభావం, మరియు సేవా ద ృక్పథం నిజంగా హ ృదయాన్ని హత్తుకునే అంశం. అని అన్నారు.హరే క ృష? మూమెంట్ ఐక్యవిద్యలో శ్రద్ధతో, ప్రేమతో, మరియు నిబద్ధతతో అందించిన విద్యా సేవలు ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచాయి.విద్యను కేవలం పాఠ్యాంశంగా కాకుండా, ధార్మికతతో, మానవీయతతో, మరియు క ృష? చైతన్యంతో మిళితం చేసి విద్యార్థులకు అందించడయిది ఒక అపూర్వమైన కార్యం. అని మీ నిరంతర సేవా స్ఫూర్తి ద్వారా, ఎన్నో హ ృదయాలను మేల్కొలిపి, భవిష్యత్ తరాలకు మేలుకొలుపుగా మారిన మీ ఈ ప్రయాణం, సాక్షాత్ క ృష?ని క ృపకు అర్థసాధకంగా నిలుస్తుందని మీరు విద్యార్థులకు బోధించిన ప్రతి పదం, వారికి భవిష్యత్తును మెరుగుపరిచే ప్రకాశవంతమైన దీపంలా మారుతుందని,ఈ పురస్కారం మీ శ్రమకు ఒక చిన్న గుర్తింపు మాత్రమే. అసలు గౌరవం మీ విద్యార్థుల జీవితాలలో మీరు చేసిన మార్పులో ఉంది. హరే క ృష? ఉద్యమం మీలాంటి ఆచార్యులతో ధన్యమైంది అని అన్నారు.ఈ అవార్డు మీ అంకితభావానికి ఒక నూతన శక్తినివ్వాలి, మరింత మంది విద్యార్థులకు క ృష? భక్తిని ప్రసాదించాలి. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించి, సేవా యజ్ఞాన్ని ఇంకా గొప్పగా ముందుకు తీసుకెళ్లే బలాన్ని ఇవ్వాలని పునఃశ్చ అభినందనములు తెలిపారు.

# ఇచ్చిన మాట ప్రకారం కేసీ కెనాల్ కు నీరు విడుదల

### ఆనంద వ్యక్తం చేసిన కేసీ కెనాల్ రైతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 5, పల్లె వెలుగు** కేసీ కెనాల్ రైతులకు నీరు తెప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఇచ్చిన మాట ప్రకారం బుధవారం సుంకేసుల నుండి 1700 క్యూసెక్కులు, అలాగే మల్యాల నుండి 650 క్యూసెక్కులు మొత్తం 2250 క్యూసెక్కుల నీటి నీ కేసీ కేనాల్ కు విడుదల చేపించారు. రైతుల వినతి మేరకు వారికి ఇచ్చిన మాట ప్రకారం వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకొని అధికారులతో మాట్లాడి కేసీ కెనాల్ కు నీరు తీసుకువచ్చిన ఘనత ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు దక్కుతుంది. కెసి కెనాల్ కు నీరు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు రుణపడి ఉంటామని కేసీ కెనాల్ ఆయకట్టు రైతులు తెలిపారు.

# రైతులకు గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలి

### వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అరకొర నిధులు కేటాయించడం


### రైతులను అవమానించడమే

### జిల్లాలోని తెలుగుగంగ ముచ్చుమర్రి పోతిరెడ్డిపాడు అలగనూరు గోరుకలు అవుకు పెండింగ్

### ప్రాజెక్టుల పనులను యుద్ధ పాతిపదికన పూర్తి చేయాలి

### సిద్దేశ్వరం దగ్గర బ్రిడ్జి కం బ్యారేజ్ ని నిర్మించాలి..

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) డిమాండ్






**రుద్రవరం ప్రతినిధి మార్చి 5 పల్లె వెలుగు :** రుద్రవరం మండల కేంద్రంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి జి సోమన్న సహాయ కార్యదర్శి కే భాస్కర్. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు దాదాపుగా 200 రకాల పంటలకు పైగా పండిస్తున్న కేవలం 20 నుంచి 25 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటిస్తున్నాయి అది కూడా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేయడం లేదు ఏ గ్రేడ్ మిర్చి ధర ప్రస్తుతం 17000 గా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 11700 ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల పేరు చెప్పి అధికారాలు చేపట్టి పబ్బం గడుపుకొని రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయి ఏపీ అంటే అమరావతి పోలవరమే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సమస్యలు పెడింగ్ ప్రాజెక్టుల పైన కూడా ద ృష్టి సారించాలని ప్రభుత్వానికి సూచించారు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులను అరికట్టి రైతుకు ప్రోత్సాహకం అందించకపోతే రైతు మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు కావున రైతు సమస్యల పైన రైతాంగం పైన ప్రభుత్వం ద ృష్టి సారించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతు చైతన్య యాత్రలు నిర్వహించి రైతులను చైతన్య పరచి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పర్యాటకులకు స్వచ్చత, శుభ్రత కలిగిన సౌకర్యాలు కల్పించేందుకు స్వఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ సిస్టం

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు .** పర్యాటకులకు స్వఛతే, శుభ్రత కలిగిన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా స్వఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ ను ప్రకటించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాల్ లో స్వఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ (%ూ+ూ=%) సిస్టం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తున్న హొటల్స్, రెస్టారెంట్లు, హౌమ్ స్టే లు, ధర్మశాలలు, లాడ్జి లకు స్వఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ ను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, మానవ వ్యర్థాల నిర్వహణ, మురుగు నీటి నిర్వహణ ల ఆధారంగా వీటికి రేటింగ్ ప్రకటిస్తారన్నారు..టాయిలెట్ సదుపాయాలు వాటి నాణ్యత ప్రమాణాలు, సురక్షిత పారిశుద్ధ్య సౌకర్యాలు, ఘన,ద్రవ వ్యర్థాల నిర్వాహణ, తడి పొడి చెత్త వేరు చేసే విధానం లాంటి ప్రక్రియలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆతిథ్య రంగంలో పరిశుభ్రత పాటించడం, పారిశుధ్యం కోసం మెరుగైన పద్ధతులను అవలంబించడం ఈ సిస్టమ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు... పర్యాటక ప్రదేశాలలో పరిశుభ్రత, పారిశుధ్యం ఉండేలా ద ృష్టి పెట్టాలని, హోటల్లు, రెస్టారెంట్లు మొదలైన వాటిలో పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, సేవల వినియోగాన్ని ప్రోత్సహించాలని, పరిశుభ్రత గురించి పర్యాటకులకు అవగాహన కల్పించే విధంగా టూరిజం శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ లు ఈ అంశానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ఆతిథ్య సంస్థల స్టేక్ హోల్డర్ లకు ఈ సిస్టమ్ గురించి జిల్లా, డివిజనల్ స్థాయిలో వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్, టూరిజం, పంచాయతీ అధికారులను ఆదేశించారు... డివిజనల్ స్థాయి కమిటీలు వారి పరిధిలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఆతిథ్య సంస్థలను పరిశీలించి నివేదికలను జిల్లా స్థాయి కమిటీ కి మార్చి 31 వ తేది లోపు నివేదికను పంపించాలని, వాటిని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని కలెక్టర్ వీడియో కానారేన్స్ ద్వారా డివిజనల్ స్థాయి కమిటీ చైర్మన్ కు అయిన ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, ఏపీ టూరిజం కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ సువర? పాల్గొన్నారు..



# జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ ఏపీడబ్ల్యూజేఎఫ్

## రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలి- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్లప్ప,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు తాలూకా ఏపీడబ్ల్యూజేఎఫ్ విస్తృతస్థాయి సమావేశం పట్టణంలోని మక్బూల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడింది. ఈ సమావేశం తాలూకా అధ్యక్షులు కే షబ్బీర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ నాగేంద్ర మాట్లాడుతూ జర్నలిస్ట్ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి సంఘమని, జర్నలిస్టులకు అక్రిడేషన్లు ఇచ్చే విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, జర్నలిస్టులకు ఐదున్నర సెంట్లలో ఇంటి స్థలం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని, జర్నలిస్టు పిల్లలందరికీ ఉచిత విద్యా లేదా 50% ఫీజు రాయితీపై అందించాలని, దేశంలో 17 రాష్ట్రాల్లో 60 సంవత్సరాల నుండి జర్నలిస్టులకు పెన్షన్ 10000 వేల రూపాయలు అందిస్తుందన్నారు. అలాగే ప్రమాద బీమా ప్రభుత్వమే చెల్లించాలని, ఆరోగ్య భీమా సౌకర్యాన్ని పెంపొందించాలని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టు తమ కుటుంబ శ్రేయస్సుకోసం ఈశ్రమ్ కార్డును చేయించుకోవాలని తెలిపారు. పట్టణంలో ఇతర సంఘాల నుండి 25 జర్నలిస్టులు ఏపీడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. యూనియన్ తాలూకా గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ దేవేంద్ర మూర్తి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎంపిక చేశారు.

**నూతన కార్యవర్గం ఎంపిక** ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా నూతన కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా కే. షబ్బీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యుఎం. రామకృష? (టీవీ9), ప్రధాన కార్యదర్శిగా నాగరాజ్ (సాక్షి), ఆర్గనైజింగ్ సెక్రటరీగా దేవి శంకర్ (చంద్రవార్త), ఉపాధ్యక్షులుగా వై. వెంకటేశ్వర్లు, జిలాన్ భాష (సూర్య) రాజేష్ (న్యూస్ టుడే), గజేంద్ర, సహాయ కార్యదర్శిలుగా బంగారు వీరేష్, శంకర్ (ఆంధ్రప్రభ), ప్రసాద్ (ఆరోగ్యమిత్ర) రాజు (రాజు టీవీ ), కోశాధికారిగా రహిమాన్ (మన తెలుగు టీవీ ), ఖాదర్ బేగ్, గౌరవ సలహాదారులుగా ఖాసిం ( వన్ వేషన్), గిప్సన్ (ఆంధ్రప్రభ), రఘునాథ్ (సూర్య), న్యాయ సలహాదారులుగా శ్రీనివాసులు, విజయ్ లతో పాటు నందవరం గోనెగండ్ల మండలాల విలేకరులతోపాటు చోటు కల్పించారు. వీరితోపాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఈ నూతన కార్యవర్గ సభ్యులను రాష్ట్ర, జిల్లా నాయకులు కలిసి సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు దేవేంద్రమూర్తి చంద్రశేఖర్, జాబ్ అధ్యక్షులు రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్



**బనగానపల్లె . మార్చి 05 . పల్లె వెలుగు** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతుల పొలాల్లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ రెవెన్యూ, సర్వే శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం బనగానపల్లె మండలం, నందివర్గం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ, సర్వే శాఖల అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర? కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. చేపట్టిన సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ సంబంధిత దరఖాస్తులను కూడా దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. తాసిల్దార్, సర్వే అధికారులు, గ్రామ రైతులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ అహోబిలంలో ఘనంగా ధ్వజారోహణం.



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేసికన్ స్వామి ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఎగువ అహోబిలంలో ధ్వజారోహణం కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ గరుత్మంతుని చిత్రపటాన్ని ఆలయ ధ్వజస్తంభంపై ఎగురవేశారు. భేరీ పూజతో సమస్త దేవతలకు ఆహ్వానం పలికారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా మంగళవారం రాత్రి అంకురార్పణ నిర్వహించారు అహోబిలం మఠం 46 వ పీఠాధిపతి శ్రీ వన్ షఠగోప శ్రీ రంగనాథయతింద్ర మహా దేశి కన్ స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రాలు నడుమ పూజలు నిర్వహించారు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఎలాంటి విఘ్నాలు లేకుండా సజావుగా సాగాలని విశ్వకేశనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పుట్టమన్నులో నవధాన్యాలు కలిపి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపా లన్ తదితరులు పాల్గొన్నారు .ఎగువలో బుధవారం ఉదయం ధ్వజారోహణం మధ్యాహ్నామాభిషేకం సాయంత్రం బేరి పూజ రాత్రి సింహ వాహనం దిగువ అహోబిలంలో బుధవారం సాయంత్రం ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది

# మిత్రుడి దహన సంస్కారాలక్ను రూ.20 వేలు అందజేసిన మిత్రులు.




**కేసముద్రం, మార్చి 05 పల్లె వెలుగు** అనారోగ్యంతో మృతి చెందిన మిత్రుడి దహన సంస్కారాలకు 10వ తరగతి మిత్రులు రూ. 20 వేలు అందజేశారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము సునీల్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న 2006-07 వ సంవత్సరం 10వ తరగతి చదువుకున్న సునీల్ మిత్రులు కొమ్ము నరేష్, నారబోయిన సురేష్, గుండు నగేష్, మడిపెద్ది వెంకటేష్, జలిగల శ్రీకాంత్, కొమ్ము శైలజ, గద్దల రాము, పందుల సురేష్ తదితరులు దహన సంస్కారాలకు రూ. 20 అందజేసి తమ మిత్రుడికి శాశ్వత వీడ్కోలు పలికారు. తమ నుండి దూరమైన తమతో కలిసి ఉన్న మధురక్షణాలను ఎన్నటికీ మరువలేమనుకుంటూ విచారం వ్యక్తం చేశారు.

# బాలికలలో సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం

### -ప్రొఫెసర్ ప్రగతి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 05 . పల్లె వెలుగు** :రామకృష? డిగ్రీ కళాశాలలో బాలికల కోసం ప్రత్యేకమైన "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" పోటీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం బాలికలలో సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడింది. కాగితాలు మరియు కొన్ని వ్యర్థ దారాలు వంటి వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వారి వినూత్న సృష్టిని ప్రదర్శించిన ఈ పోటీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రామకృష? డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి న్యాయనిరే?తగా వ్యవహరించారు, వారు విద్యార్థుల సృజనాత్మకతను మెచ్చుకున్నారు మరియు వ్యర్థాలను తగ్గించడానికి, పునర్వినియోగానికి మరియు రీసైకిల్ చేయడానికి వినూత్న మార్గాలను అన్వేషించడాన్ని కొనసాగించమని వారిని ప్రోత్సహించారు. వ్యర్థాల నిర్వహణ మరియు సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, "మహిళలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ మా విద్యార్థులకు వారి సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడం మాకు గర్వకారణం. ఈ కార్యక్రమానికి ఎం. శ్రావణి కుమారి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, రత్నారెడ్డి , రహీమున్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశలు కృషి చేశారు.



# అంగన్వాడి సెంటర్లలో ఈ సి సి ఈ డే





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 5, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పరిధి లోని బత్తలూరు ఒకటవ, మూడవ అంగన్వాడి కేంద్రాలలో, నందింపల్లె అంగన్వాడి స్కూల్ నందు బుధవారం ఈ సి సి ఈ డే నిర్వహించారు. ఎస్ ఎ ఎం, ఎం ఎ ఎం, ఎస్ ఎ డబ్ల్యూ, మ్యాత యట్రీషన్, గీతామానిటరింగ్ చేసి, తల్లులకు మ్యాట్రిషన్ పై అవగాహనా కల్పించారు. అనంతరం పిల్లలకు అభినయ గీతాలు, ఆటలు నేర్పించారు. అనంతరం 7 నెలల పాపకు అన్న ప్రాసన్న నిర్వహించి తల్లికి, బిడ్డ ఫిడింగ్ గురించి అవగాహన కల్పించారు. ఫ్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడి టీచర్ సీతా మహాలక్ష్మి టాపిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి సూపరవైజర్ పార్వతి, పంచాయితీ సెక్రెటరీ కిషోర్, ఎం ఎస్ కె సాహినా, రేఖ, ఎ డబ్ల్యూ టి నరసమ్మ, నందింపల్లె ఎ డబ్ల్యూ టి ప్రసన్న కుమారి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఈ నామ్ టెండర్లు ఆలస్యం

## కాంటాలు పెట్టలేమన్న హమాలీలు.

## మిర్చి రైతుల నిరసన





**కేసముద్రం, మార్చి 05పల్లె వెలుగు** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో బుధవారం మిర్చి కాంటాలు పెట్టలేమన్నందుకు రైతులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మార్కెట్ ఈ నామ్ సర్వర్ సమస్యతో టెండర్లను అధికారులు ఆలస్యంగా తీయడంతో వ్యాపారులకు మిర్చి బస్తాలు కుట్టుకొని, మార్కింగ్ చేసి కాంటాలు పెట్టడం ఆలస్యం అవుతుందని, దీంతో హమాలీలు కాంటాలను పెట్టలేమని తెలుపగా మిర్చి రైతులు నిరసన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాలు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు ఉన్నారని తప్పకుండా కాంటాలు పెట్టాల్సిందేనని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సాయంత్రం నుండి రాత్రి వరకు కాంటాలు పెట్టడం వల్ల బస్తాలు పోయే అవకాశం ఉంటుందనే భావనతో హమాలీలు కాంటాలు పెట్టలేమని, పైగా మార్కెట్లో సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో యార్డులో మిర్చి బస్తాలను రైతులు క్రమపద్ధతిలో కాకుండా ఇష్టానుసారంగా వేస్తున్నారు. దీంతో రాత్రి సమయంలో కాంటాలు పెట్టడం సరికాదని హమాలీలు అభిప్రాయపడ్డారు. రాత్రి సమయంలో కాంటాలు అయిన బస్తాలను వ్యాపారులు మార్కెట్లోనే లాట్ ఏర్పాటు చేస్తే బస్తాలు తారు మారు అవుతున్నాయని ట్రేడర్లు తెలిపారు. రైతుల నిరసన స్థలానికి చేరుకున్న ఎస్సై మురళీధర్ రాజ్ వ్యాపారులు, అధికారులు, రైతులతో మాట్లాడి నిరసన సద్దుమణిగేలా చేశారు. దీంతో కొందరు వ్యాపారులు కాంటాలు నిర్వహించారు. ఏది ఏమైనా అటు అధికారులు, ఇటు వ్యాపారుల తీరుతో రైతులు మాత్రమే తీవ్రంగా ఇబ్బంది పడుతూ నష్టపోతున్నారు.

# రైతులకు సాగునీరు అందించి మాట నిలుపుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**దొర్నిపాడు మార్చి 6 వెలుగు న్యూస్** రైతులకుఇచ్చిన మాట ప్రకారం కేసీ కెనాల్ ద్వారా సాగునీరు అందించి మాట నిలుపుకున్న ఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యు రాలుభూమా అఖిలప్రియ అని ఏడవ ఛానల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ఏరువప్రసాద్ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీ కెనాల్ ఆయకట్టు కింద పంటలు సాగుచేసిన రైతులకు నీరు తెప్పిస్తామని రైతులకు హామీ ఇచ్చి ఇచ్చినమాట ప్రకారం ఈరోజు సుంకేసుల నుండి 1700 క్యూసెక్కులు అలాగే మల్యాల నుండి 650 క్యూసెక్కులు మొత్తం 2250 క్యూసెక్కుల నీటి నీ కేసీ కేనాల్ కు విడుదల చేపించిన ఘనత ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దే అన్నారు, రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధికారులతో మాట్లాడి ఈరోజు కేసీ కెనాల్ కు నీరు వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నార కెసి కెనాల్ కు నీరు రావడంతో రైతులుఆనందం వ్యక్తం చేశారు రైతుల కోసం శ్రమించే భూమా కుటుంబానికి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ కు ఎప్పటికీ రుణపడి ఉంటామని రైతుల పక్షాన ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు

# డిగ్రీ ఫలితాలలో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ







**కేసముద్రం, మార్చి 05 పల్లె వెలుగు** కాకతీయ యూనివర్సిటీ మంగళవారం విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలలో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి రాంక్స్ ని సాధించి ఉత్తమ ప్రతిభ కనపరిచారు. కేసముద్రంలో స్థాపించిన మొదటి సంవత్సరంలోనే బీఎస్సీ గ్రూప్ కి చెందిన జమ్ముల ఉమా భార్గవి 8.43, ఎర్రబోయిన సౌజన్య 7.50, వెలిశోజు అమ్ములు 6.9 జిపిఎ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.రాజు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# బాల్య సంరక్షణ, బాల్య విద్య అంగన్వాడి ల ధ్యేయం



**రుద్రవరం ప్రతినిధి మార్చి 5 పల్లె వెలుగు :** బుధవారం రుద్రవరం మండల కేంద్రం లోని 7 వ అంగన్వాడి కేంద్రంలో బాల్య సంరక్షణ మరియు విద్య (ఈ. సి సి. ఈ) డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య సంరక్షణ మరియు విద్య అంగన్వాడి ధ్యేయమని అంగన్వాడి కార్యకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బిడ్డకు న్యాయమైన ప్రారంభం అవసరం అని, పిల్లల మెదుడు అభివృద్ధి ఎక్కువగా మొదటి 6 సంవత్సరాలలో జరుగుతుందని మరియు భవిష్యత్తులో విద్యా బుద్ధులు నేర్చుకోవడం, ఆరోగ్యం మరియు జీవిత విజయానికి ప్రారంభ విద్య పునాది వేస్తుంది అన్నారు. అనంతరం బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బరువులు ఎత్తులు వేసి తల్లులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో ప్రతి రోజు నేర్పించే ఆట పాటల విద్యను ప్రతినెల ఐదవ తేదీన పిల్లలు తల్లులను వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ప్రిన్సిపాల్ మెటీరియల్ ప్రదర్శించి పి పి 1, పి పి 2 బుక్స్ రాయించి పిల్లల ప్రోగ్రెస్ ను తల్లులకు చూపించడం జరుగుతుందన్నారు. అనంతరం 7 వ అంగన్వాడి సెంటర్లో మూడు సంవత్సరాలు పూర్తి అయిన నాలుగవ సంవత్సరంలో అడుగుపెడుతున్న చిన్నారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సువర?, సుశీల, మాబు చాన్, సుజాత, రసూల్ బి, గురమ్మ, దేవమ్మ, సరిత, లక్ష్మీనరసమ్మ, అంగన్వాడి బడి పిల్లలు, మరియు తల్లులు పాల్గొన్నారు.

# సమాజం ముందుకు పోవాలంటే సమానత్వం అవసరం.

**సమానత్వంతోనే సమాజ పురోగతి.**

**మహిళా క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.**

**మహిళా క్రీడలను ప్రారంభించిన ....**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో : మార్చి5 పల్లె వెలుగు :**ప్రస్తుత సమాజం ముందుకు పోవాలంటే సమానత అవసరమని, సమాజంలో మహిళలు పురుషులలో విభేదాలు ఉండడం సమాజానికి మంచి కాదని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ఈ నెల ఎనిమిదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లాలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహిస్తున్న క్రీడలను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు 16 రకాల క్రీడలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, క్రీడలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరిగే క్రీడలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. క్రీడలు శారీరక ద ృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక ద ృఢత్వాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని దీని ద్వారా వివిధ శాఖల మధ్య ఉద్యోగుల మధ్య మంచి సఖ్యత సమన్వయం ఏర్పడతాయని అన్నారు, అంతేకాకుండా ఈ క్రీడా సూార్తితో మహిళలందరూ వారి శాఖలలో, ఉద్యోగ, వ ృత్తులలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రజలకు పేదవారికి అందివ్వవలసినటువంటి సేవలను ఉత్తమ రీతిలో అందించాలని కోరుతూ ఈ మహిళా దినోత్సవాన్ని సూార్తిగా తీసుకొని మహిళలందరూ తమ తమ వ్యక్తిగత జీవితాలలో కూడా ఒక ఉన్నతమైనటువంటి లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించుట కొరకు ముందుకు సాగాలని సూచించారు.



**ఈ రోజు నిర్వహించు ఆటలు.**

1. షటిల్
2. స్కిప్పింగ్
3. చెస్
4. క్యారము
5. లెమన్ స్పూన్
6. గన్ని బ్యాగ్స్
7. మ్యూజికల్ చైర్
8. బెలూన్స్ ఆట

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. శిరీష , టి జి ఓ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ బి లక్ష్మణ నాయక్, జాయింట్ సెక్రెటరీ శైలజ, యశ్వంత్, రఫిక్, టీజీవో బాధ్యులు, టి ఎన్ జి ఓ బాధ్యులు, మహిళా ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ సి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టండి.



**పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు.**

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలి.**

**జిల్లాలో 21పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**పది వార్షిక పరీక్షలకు 3134 మంది విద్యార్థులు**

**విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగా చేరుకోవాలి.**

**అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.**

**ములుగు జిల్లా బ్యూరో: మార్చి 5 పల్లె వెలుగు** జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మార్చ్ 21 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు 21 సెంటర్లలో మొత్తం 3134 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అయన పేర్కొన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున సిట్టింగ్ స్క్వాడ్ లు, అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. అదేవిదంగా ఏర్పాటు చేసే 2 రూట్లలో రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగా మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్, తాగునీరు ఉండేలా చూడాలని మూత్రశాలల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్షా కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆయన కోరారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో తప్పక బందోబస్తు నిర్వహించాలన్నారు. వేసవి ద ృష్ట్యా అన్ని కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అన్నారు. అదేవిదంగా పరీక్షా కేంద్రాల్లో ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే విద్యార్థులకోసం ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు . పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును ఎప్పుడికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అడిష్నల్ ఎస్.పి. సదానందం, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వర రావు, ఏ ఎం వి ఐ వినోద్ రెడ్డి, ఆర్టీసి కంట్రోల్ మోహన్, ఎస్ టి ఓ సురేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సురేందర్, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి జయదేవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నగర్ లో మొదటి విడతలో 25 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు.

**విడతల వారీగా అర్హులందరికీ ఇల్లు వస్తాయి: ఎంపీడీవో క్రాంతి**

**కేసముద్రం, మార్చి 05 పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఎన్నికల హామీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీవో క్రాంతి ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మండలం నుండి గాంధీనగర్ గ్రామాన్ని పైలట్ గ్రామంగా అధికారులు ఎంపిక చేయగా, జనవరి 26న నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సమక్షంలో 75 మంది లబ్ధిదారులను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు ఎంపిక చేశారు. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామంలో అధికారులు మళ్లీ తనిఖీ నిర్వహించి 75 మంది లబ్ధిదారుల నుండి 25 మంది లబ్ధిదారులను మాత్రమే మొదటి విడతలో ఎంపిక చేశారు. 25 మంది లబ్ధిదారులకు గ ృహ నిర్మాణంలో పాటించాల్సిన నియమ నిబంధనలు అధికారులు తెలియజేశారు. కేవలం 25 మంది లబ్ధిదారులనే ఎలా ఎంపిక చేస్తారని మిగతా లబ్ధిదారులు అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో క్రాంతి లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినట్లుగా అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్, హౌసింగ్ ఏఈలు వెంకట నారాయణ, బిక్కులాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి, కారోబార్ మల్లేష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

**ప్రతి నెలలో మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలి... అవసరమైన చోట్ల అధనపు పైప్లైన్లు, అధనపు ట్యాంకులు**

**– ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్ మార్చ్/05/ పల్లె వెలుగు**

నారాయణఖేడ్:– తాగునీటి సమస్యపై అధికారులు ప్రధానంగా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కోరారు. బుధవారం నారాయణఖేడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో ఎండా కాలంలో నీటి ఎద్దడి ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, తాను ఈఎన్సీని కోరానన్నారు. ఈమేరకు అధికారులు నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారన్నారు. మిషన్ భగీరథ ద్వారా నిరంతరం నీటి సరఫరా ఉం డడం కోసం డెడికేటెడ్ విద్యుత్ లైన్ అంతరాయం లేకుండా విద్యుత్ను సరఫరా చేయడం కోసం పనులు చేయిస్తున్నా మన్నారు. ఇప్పటికే బోరంచ వద్ద విద్యుత్ మోటార్లకు మరమ్మత్తులు చేయించామని, అంతే కాకుండా గూడురు వద్ద కొత్త మోటార్లను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోరం చ పథకం ద్వారా నీటి సరఫరా మెరుగు పడిందని, ప్రత్యేకంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీతో పాటు ఎన్రూట్ గ్రామాలకు నీటిని సరఫరా చేయ



# వేటగాళ్ల వేటు కు కణుతులు,నెమలి మూగ జీవులు మృతి



**ఆత్మకూరు,5మార్చి, పల్లె వెలుగు ,** నంద్యాల జిల్లా, ఆత్మకూరు ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి (మం) గుమ్మడాపురం బీట్ లో వేటగాళ్ళు విద్యుత్ వైర్లతో వేసిన ఉచ్చులో పడి 2 కణతులు మ ృతి చెందాగా కొత్తపల్లి మండలం వీరాపురం గ్రామ సమీపంలో ఓ నెమలిఅనుమానస్పదంగా మ ృతి చెందింది. ఫారెస్ట్ అధికారులు వస్తున్నారనే సమాచారంతో ముగ్గురు వేటగాళ్లు పరారు కాగా మరో అనుమానస్పద వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఫారెస్ట్ అధికారులు విచారణచేస్తున్నారు. కొత్తపల్లి మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వేటగాళ్లు రెచ్చిపోతున్నారు. వేటగాళ్లు వేసే ఉచ్చులకు మూగ జీవులైన వన్యప్రాణులు బలి అవుతూనే ఉన్నాయి. వేటగాళ్లకు కొంతమంది ఫారెస్ట్ సిబ్బందిసహకరిస్తున్నారనేఅనుమానాలుకూడా వ్యక్తమవుతున్నాయి. కొత్తపల్లి మండలంలోని నల్లమల అడవి ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు మ ృత్యు వాత పడుతున్నప్పటికీ మీడియాకు సమాచారం తెలియకుండా గోప్యంగా ఉంచడంపై ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఫారెస్ట్ ఉన్నతాధికారులు స్పందించి వన్య ప్రాణుల వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వన్యప్రాణుల ప్రేమికులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు



# ఇలా ఉంటే రోగాలు రావా?



**అనంతపురం పల్లె వెలుగు** ఇది ఎక్కడో కాదు 2వ రోడ్డు పరిస్థితి. జనాల కు పట్టలేదు, మునిసిపల్ అధికారుల కు పట్టలేదు. ఆవులను కూడా పట్టించుకొనే నాదుడే లేడు.గోమాత అంటూనే ఇంత నిర్లక్ష్యం మా ఇకనైనా మునిసిపల్ అధికారులు సరైన చర్య తీసుకొంటారని ఆశిద్దాము.

# ములుగు జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది.



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు** ఏటూరునాగారం మండలం ముల్లకట్ట గోదావరి నదీలో బర్డ్ ఫ్లూ భారిన పడి చనిపోయిన కోళ్ళ కలేబరాలు వందల సంఖ్యలో ఉండడంతో పుణ్య స్నానాలకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యాధి సోకి చనిపోయిన కలేబరాలను తిన్న చేపల మూలంగా మనుషులకు సోకే ప్రమాదముందని వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని, గోదావరి తీర ప్రాంత ప్రజలు, నది స్నానానికి వచ్చే భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు.

# అమెరికాలో తెలుగు యువకుడి అనుమానాస్పద మృతి!

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా కేశంపేటకు చెందిన గంప ప్రవీణ్ (27) అనే యువకుడు అమెరికాలో అనుమానాస్పద స్థితిలో మ ృతిచెందాడు. గంప రాఘవులు, గంప రమాదేవీల కుమారుడైన ప్రవీణ్ గతేడాది ఎంఎస్ చేయడానికి అమెరికాలోని మిల్వాంకి విస్కాన్సిన్ సిటీకి వెళ్లాడు. అక్కడ ఎంఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న అతడు.. స్థానికంగా ఉండే ఓ స్టోర్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. అయితే, అతడు నివాసం ఉండే ఇంటి సమీపంలో కాల్పులు చోటుచేసుకోగా వాటిలో ప్రవీణ్ ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మండల టిడిపి నాయకులు దేశాయ్ గురు రాజ్

## నందవరం ఎస్సీ కాలనీలో రేషన్ షాప్ ప్రారంభించారు

**నందవరం పల్లె వెలుగు మార్చి 5** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలం లో నందవరం గ్రామంలో ఎస్సీ కాలనీ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం రేషన్ షాపు ప్రారంభించారు ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు దేశాయి గురు రాజ్ మాట్లడుచూ ప్రజలకు బియ్యం, చెక్కర మరియు పప్పుధాన్యాలను ప్రభుత్వము కేటాయించిన ప్రకారంగా ప్రజలకు అందించాలని ఒక్క గ్రాము కూడ రేషన్ తక్కువరాకుండా పారదర్శకంగా ప్రజలకు అందించాలని తెలిపారు. నందవరం మండలంలో కూడా ఎక్కడయినా రేషన్ డీలర్లు సక్రమంగా ప్రజలకు రేషన్ సరిగా అందించకుండా అక్రమాలకు పాల్పడితే అలాంటి డీలర్ల మీద సంబందిత తాసిల్దారు కి ఫిర్యాదు చెయ్యడం జరుగుతొంది అలాగే అవసర మయితే జిల్ల కలెక్టరు కి కూడ వారి మీద ఫిర్యాదు చేస్తామని తెలియచేశారు. అలాగే ప్రతి పౌరుడు బాద్యతగా ఉండి ఎవరయితే ప్రజలకు ప్రభుత్వము కేటాయించిన రెషన్ తూకం తక్కువగా వేసి ప్రజల కడుపు కొట్టడానికి మరియు స్వార్థ ప్రయోజనాలకు రెషన్ ఉపయోగించే డీలర్లమీద నిఠరేయంగా సంబందిత అదికారులకు పిర్యాదుచేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వము ఎన్ని అడ్డంకులు వచ్చినా కూడ ప్రజలకు మేలు చెసేవిధంగా కృషిచేస్తుంది అని కూటమి ప్రభుత్వ ఆశయాలకు మన ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు నియొజకవర్గ అభివృద్దికి కృషిచేస్తూ దూసుకుపోతున్నారని అబినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, కల్లెల శివ, సజీవ్, ముకన్న, శీను, మహిళలు పాల్గొన్నారు



# సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు







**అమరావతి, చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు** ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందఠరేగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర?యాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష?య్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష?, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# సింహ వాహనము పై భక్తులకు దర్శనమిచ్చిన జ్వాల నరసింహుడు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 5 పల్లె వెలుగు** అహోబిలం క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఎగువ అహోబిలం ఉత్సవమూర్తి శ్రీ జ్వాలా నరసింహస్వామి సింహ వాహనంపై సర్వాలంకార భూషితుడై భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు శ్రీ జ్వాల నరసింహస్వామి వారి ఉత్సవమూర్తిని సింహ వాహనంపై అలంకరించి ఆలయ ఆవరణలోని మాడవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందఠరేగా భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేశారు.

**దిగువ అహోబిలంలో అంకురార్పణం..** శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా దిగువ అహోబిలం క్షేత్రంలో వేద పండితులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం గావించారు. అడవి నుండి పుట్టమన్నును తెచ్చి నవధాన్యాలను మూకుడులలో వేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దిగు అహోబిలంలో రేపు ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రధానార్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి తెలిపారు.

# రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ని కలసిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 5** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రాజధాని అమరావతిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం నేరుగా మంత్రి క్యాబిన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎస్సీ హాస్టళ్లు, ఇతర సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# జిల్లా అంతటా ప్రజలు ఉడికించిన చికెన్ మరియు గుడ్లు నిర్భయంగా తినవచ్చును.







## ప్రజలకు అవగాహన కల్పించుటకే చికెన్ %ఊ% ఎగ్ మేళాకు నిర్వహణ.

## చికెన్ ఎగ్ మేళాకు అపూర్వ స్పందన....

## జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...

**తణుకు చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు** బుధవారం తణుకు బైపాస్ రోడ్డులో నేక్ కళ్యాణ మండపంలో జిల్లా పశు సవర్ధక శాఖ, పశ్చిమగోదావరి జిల్లా పౌల్ట్రీ ఫెడరేషన్, నెక్, కోళ్ళ రైతుల సంక్షేమ సంఘం సంయుక్తంగా నిర్వహించిన చికెన్ %ఊ% ఎగ్ మేళా కార్యక్రమానికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష? సంయుక్తంగా పాల్గొన్నారు. చికెన్, గ్రుడ్డులతో చేసిన ఆహార పదార్థాలను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష? స్వయంగా వడ్డించి, చికెన్ ఎగ్ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా అంతటా ప్రజలు ఏ విధమైన అపోహలు లేకుండా ఉడికించిన గుడ్లు, ఉడకబెట్టిన కోడి మాంసము నిఠరేయంగా తీసుకోవచ్చని తెలిపారు. చికెన్ మరియు గుడ్లు షాపులు, రెస్టారెంటు యజమానులు వ్యాపారాలు యధావిధిగా తమ వ్యాపారాలను కొనసాగించ వచ్చునని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు, చిన్నారులకు, గఠిణీ స్త్రీలకు పౌష్టికాహారంగా గుడ్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ భయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. పక్షులు నుండి ఇతర జంతువులు నుండి మనుషులకు వైరస్ సోకే అవకాశం ఎట్టి పరిస్థితిలో లేదని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. పౌల్ట్రీ రైతులు గత నాలుగు వారాలుగా ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళతామని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష? మాట్లాడుతూ గతనెలలో పౌల్ట్రీపారంలో కోళ్లకు వైరస్ సోకటం వలన ప్రజలలో ఆందోళన చెందారని, కోళ్ళ రైతులు చాలా నష్ట పోయారని అన్నారు. జిల్లాలో 300 మంది పౌల్ట్రీ రైతులు ఉన్నారని, 1 కోటి 60 లక్షలకు పైగా కోళ్ళు పెంపకం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎప్పటికపుడు సహాయక చర్యలు, జిల్లా యంత్రాంగం ఎంతో కష్టపడి పనిచేసి కొన్నిరోజులకే యధాస్థితికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. నేను ప్రతిరోజు ఒక గ్రుడ్డు తింటానని, అన్ని వయస్సుల వారు నిఠరేయంగా చికెన్, గ్రుడ్డులు తినవచ్చునని అన్నారు. నష్టపోయిన కోళ్ళ ఫారం రైతులకు నష్టపరిహారం అందించుటకు, రుణాలు రీ షెడ్యూల్ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఎన్డీయే ప్రభుత్వం అన్ని వర్గాలు వారికి మేలు చేసేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. జిల్లాలో కోళ్ళ ఫారం రైతులు కన్నా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా స్పందించటం ఇది రైతుల సంక్షేమ ప్రభుత్వం అని శాసనసభ్యులు అరిమిల్లి రాధాకృష? అన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.ఏ.మురళీకృష? మాట్లాడుతూ పశ్చిమగోదావరి గోదావరి జిల్లా తణుకు మండలం వేల్పూరు గ్రామములోని కృషా?నందం కోళ్లపారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో, పెదతాడేపల్లి గ్రామములోని రామలక్ష్మి కోళ్ల పారం నుండి ఒక కిలోమీటరు పరిధిలో మినహా జిల్లా అంతటా చికెన్, గుడ్లు తినవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఖతీభ్ కౌసర్ భానో,జిల్లా పశుసంవర్ధక శాఖ డా.కె.మురళీకృష?, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు జావర్ హుస్సేన్, యల్.కె.సుధాకర్,వాకాని ప్రసాదు,తహశీల్దారు డి.వి.వి.యస్.అశోక్ వర్మ, పురపాలక సంఘం కమీషనరు టి.రామ్ కుమార్, యంపిడివో ఆర్.లోహిత్ జయసాగర్,ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ చైర్మన్ కె.వి.సుబ్బారావు, నెక్ చైర్మన్ మల్లిన శ్రీనివాసరావు, నెక్ అడ్వైజరు డా.బాలస్వామి, వివిధ శాఖల అధికారులు, రెస్టారెంట్లు, హొటల్సు యజమానులు, పౌల్ట్రీస్ రైతులు,పెద్ద ఎత్తున చికెన్ మాంసాహార ప్రియులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.






# మార్చి 8న మహిళా దినోత్సవంలో భాగంగా జరిగే ఏర్పాట్లు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు** బుధవారం కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, మార్చి 8 న ప్రభుత్వ ఆదేశాల మేరకు జరగనున్న మహిళా దినోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు తో సమీక్షించారు. ఈ సందఠరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళ పండుగగా పేర్కొనే మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ శాఖలు, స్వఛరేద సంస్థల భాగస్వామ్యంతో భీమవరం పట్టణంలోని వివిధ వర్గాల మహిళలు, విద్యార్థినులతో భారీ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినులచే ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళ సిబ్బంది, వివిధ స్వఛరేద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు మహిళా దినోత్సవ ర్యాలీలో నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పాల్గొనేటట్లు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఎ పి డి ఎం ఎస్ ఎస్ వేణుగోపాల్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, డీఈవో ఇ.నారాయణ, ఐ బి పార్వతి, తదితరులు పాల్గొన్నారు



# ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?: వైసీపీపై షర్మిల ఫైర్

పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.



# రాజధాని నిర్మాణానికి హడ్కో ప్రపంచ బ్యాంకుతోపాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తాం మంత్రి నారాయణ

**నెల్లూరు చీఫ్ బ్యూరో మార్చి 5 పల్లె వెలుగు** అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్న భూములలో కొంతమేర అమ్మడం ద్వారా రాజధాని నిర్మిస్తామన్నారు మంత్రి నారాయణ...అంతే గానీ ప్రజలపై ఒక్క రూపాయి కూడా భారం వేసేది లేదని స్పష్టం చేశారు.. అమరావతిపై మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ నెల్లూరులో మీడియా తో మాట్లాడారు.... రాజధాని నిర్మాణానికి హడ్కో,ప్రపంచ బ్యాంకు,%ూా××దీ% తో పాటు జర్మనీ బ్యాంకు నుంచి రుణాలు సేకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు...రాజధానిపై ప్రతిపక్షాల మాటలు వినవద్దు...నమ్మవద్దని ప్రజలకు సూచించారు...రాజధాని అమరావతి సెల్ఫ్ ఫైనాన్సడ్ గా ఉండాలని సీఎం చెప్పారన్న మంత్రి....పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నమన్నారు.. బడ్జెట్ లో అమరావతికి 6 వేల కోట్లు కేటాయించారని...అవసరమైతే ఇంకా నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి అన్నారు...రాజధాని విషయంలో అంతా పారదర్శకంగా ఉంటామని...ఎలాంటి అవకతవకలు ఉండవని మరోసారి స్పష్టం చేశారు...%ూా=% రేట్ల ప్రకారం మాత్రమే టెండర్లు పిలిచి నిర్మాణాలు చేస్తున్నామని...గత ప్రభుత్వం మాదిరిగా నిధులు పక్క దారి పట్టించడం లేదని అన్నారు...217 చ.కి.మీ పరిధిలో పరిధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో 5 వేల ఎకరాల్లో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు...ఇప్పటికే 50 వేల కోట్ల పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతుందని. చెప్పుకొచ్చారు...1000 నుంచి 1200 ఎకరాల్లో అంతర్జాతీయ యూనివర్సిటీలు,పాఠశాలలు,పలు సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు...



# ఏపీ భూ ఆక్రమణ నిషేధ బిల్లు ఆమోదించండి

**అమరావతికి 8 వరుసల అవుటర్ రింగ్ రోడ్డు**

**నదుల అనుసంధానానికి సహకరించండి**

**కేంద్రాన్ని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**ఒకేరోజు ముగ్గురు కేంద్ర మంత్రులతో సమావేశం**

**రాష్ట్రంలో సమస్యలు వివరించి పరిష్కరించాలన్న సీఎం**

**న్యూఢిల్లీ, చీఫ్ బ్యూరో మార్చి 5 : పల్లె వెలుగు** గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన భూ ఆక్రమణలు, అక్రమాలు, దందాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రం ద ృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలోని పది కేసులు నమోదైతే అందులో 6 కేసులు భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. భూ వివరాల కంప్యూటరీకరణ ప్రక్రియలో సరైన తనిఖీ, నియంత్రణ లేకపోవడం వల్ల పెద్దఎత్తున ఆక్రమణలు జరిగాయని, ప్రైవేట్ భూములను కూడా 22ఏ కింద చేర్చారని చెప్పారు. బుధవారం ఢిల్లీలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర సమస్యలకు సంబంధించి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా-రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై చర్చించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో సమావేశమై పలు అంశాలను వివరించారు. అమిత్ షాతో రాష్ట్రంలో గంజాయి రవాణాపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గంజాయి సాగును సమర్థవంతంగా నియంత్రించేందుకు ఈగల్ దళాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించగా ఆయన ప్రశంసించినట్టు తెలిపారు. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించానని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే



అంశం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు చెప్పారు. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగిందన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారని, ఏపీ రూపొందించిన ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు త్వరగా ఆమోదించాలని కోరినట్టు చెప్పారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకు వస్తున్నట్టు తెలిపారు. రెండు బిల్లుల గురించి చర్చించారు.

**ఆర్థిక పునరుజ్జీవనం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై నిర్మలా సీతారామన్‌తో చర్చించానని, గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల రుణాలు, బకాయిల భారం తమపై వేసిందని చెప్పారు. అయినా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ ృద్ధి రేటు ఎలా పుంజుకుంది అనే అంశాన్ని ప్రస్తావించారు. మొత్తంమ్మీద వ ృద్ధి 12.94 శాతం ఉంటే అందులో ఒక్క వ్యవసాయ రంగంలోనే 15.86 శాతం వ ృద్ధిని నమోదు చేసినట్టు నివేదించారు. సేవా రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, రుణాలపై ఆధారపడకుండా సంపదను స ృష్టించడానికి స్థిరంగా 15 శాతం వ ృద్ధి రేటును సాధించాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు.

**నదుల అనుసంధానంతో నీటి భద్రత :** జలవనరుల నిర్వహణ చర్చల్లో మరో ముఖ్యమైన అంశం. నీటి వ ృధాను నివారించడానికి, రాయలసీమ వంటి కరువు ప్రాంతాలకు సాగునీటిని అందించడానికి నదుల అనుసంధానం యొక్క ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి కేంద్రమంత్రులకు వివరించారు. సమర్థవంతమైన నీటి పంపిణీని నిర్ధారించడం కోసం వంశధార, నాగావళ, గోదావరి, క ృషా? పెన్నా నదులతో పాటు పోలవరం నుంచి గోదావరి జలాలను బనకచర్లకు అనుసంధానించాలని కేంద్రానికి ప్రతిపాదించారు. ప్రస్తుతం వ ృధాగా పోతున్న 200 టీఎంసీల నీటిని వ్యవసాయం, తాగునీటి అవసరాలకు మళ్లించవచ్చని చెప్పారు.

**తీరప్రాంత అనుసంధానం :** మౌలిక సదుపాయాల అభివ ృద్ధి గురించి చర్చల్లో ప్రాధాన్యత లభించింది. 189 కి.మీ. విస్తీర?ంలో ఉన్న అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్‌లో నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డు మాదిరిగానే 8 వరుసల ఓఆర్ఆర్ అవసరమని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు బైపాస్ రోడ్డు యొక్క ప్రాముఖ్యతను చర్చించారు. శ్రీశైలం వద్ద ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణంతో సహా వివిధ పరిష్కార మార్గాలను ప్రతిపాదించారు. అలాగే వైజాగ్ నుంచి మూలపేట తీరప్రాంత రహదారి, హైదరాబాద్ నుంచి మచిలీపట్నం పోర్టుకు నేరుగా రహదారి నిర్మించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని అన్నారు.

**అస్థవ్యస్థంగా గత ప్రభుత్వంలో పాలన :** మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వ పాలనలో తప్పిదాలను ఎత్తిచూపారు. మద్యం ఆదాయాన్ని 25 సంవత్సరాలుగా తాకట్టు పెట్టారని విమర్శించారు. దక్షిణ భారతదేశంలో వ ృద్ధుల శాతం పెరగడం సవాళుగా మారిందని, ఇదే సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో యువత జనాభా పెరగడం ఆయా రాష్ట్రాలకు అనుకూల అంశమని... జనాభా ధోరణులపై ఆందోళనను వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ కంటే దీరకాలిక జనాభా నిర్వహణ అవసరమని అన్నారు. ఎక్కువ మంది పిల్లలను కలిగిన కుటుంబాలకు ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి సమర్థించారు. హిందీ కమ్యూనికేషన్ కోసం ఒక సాధనంగా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కేంద్రం అనుసరిస్తున్న త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఉందని, ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని, రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నామని చెప్పారు. ప్రజలు తమ వైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. అభివ ృద్ధి సంక్షేమం తమ ప్రధాన ధ్యేయమని, సంపద స ృష్టించలేని వారికి సంక్షేమం పేరుతో పంచే హక్కు లేదన్నారు.

# కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు




**ఓటమి తేలడంతో కౌంటింగ్ హాలు నుండి వెళ్లిపోయిన నరేందర్ రెడ్డి**

**బీజేపీ నేతలు, కార్యకర్తలు కలిసి తనను గెలిపించారన్న అంజిరెడ్డి**

**మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులం విజయాలు సాధిస్తున్నామని వ్యాఖ్య**

**కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందన్న బండి సంజయ్**

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విజయం సాధించారు. తన ఓటమి తేలడంతో నరేందర్ రెడ్డి కౌంటింగ్ హాలు నుండి బయటకు వెళ్లిపోయారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మూడు రోజుల పాటు ఉత్కంఠగా సాగింది. బీజేపీ అభ్యర్థి విజయాన్ని ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా, రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. 63,404 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరిక ృష? మూడో స్థానంలో నిలిచారు.

**అందరూ కలిసి నన్ను గెలిపించారు: అంజిరెడ్డి** బీజేపీ నేతలు, కార్యకర్తలంతా కలిసి తనను గెలిపించారని గెలుపొందిన అభ్యర్థి అంజిరెడ్డి అన్నారు. విజయం కోసం క ృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావంతో బీజేపీ అభ్యర్థులం విజయాలు సాధిస్తున్నామని అన్నారు.

**కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది: బండి సంజయ్** అంజిరెడ్డి గెలుపు కోసం చాలామంది కష్టపడ్డారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్, టీచర్స్ రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులే గెలిచారని, ఇది చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కిషన్ రెడ్డి నేత ృత్వంలో ఇది తమకు నాలుగో విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది ఎంపీలు, నిన్న టీచర్, నేడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. మోదీ నీతి, నిజాయతీతో కూడిన పాలనను గుర్తించి ప్రజలు పట్టం గడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు ఇన్నాళ్లు ఈవీఎంలపై ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పుడు బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కౌంట్ డౌన్ మొదలైందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటూ బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల అమలు, ఉద్యోగాల భర్తీ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అంజిరెడ్డి గెలుపు నేపథ్యంలో కరీంనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అక్కడకు వచ్చిన బండి సంజయ్‌కి అంజిరెడ్డి స్వాగతం పలికారు. బండి సంజయ్, అంజిరెడ్డిలను కార్యకర్తలు తమ భుజాలపై కూర్చోబెట్టుకొని ఊరేగించారు.

## ప్రయాణికురాలికి గుండెపోటు... శంషాబాద్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్




శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఖతార్ ఎయిర్ వేస్ విమానం అత్యవసర ల్యాండింగ్ అయింది. విమానంలో ఉన్న ఒక మహిళా ప్రయాణికురాలికి గుండెపోటు రావడంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. ఈ విమానం దోహా నుండి బంగ్లాదేశ్ వెళుతోంది. మహిళా ప్రయాణికురాలిని వెంటనే విమానాశ్రయంలోని ఆసుపత్రికి తరలించారు. అయినప్పటికీ ఆమె మ ృతి చెందారు. దోహా నుండి బంగ్లాదేశ్‌లోని ఢాకాకు వెళుతున్న క్యూఆర్-642 విమానం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ కోసం ఎయిర్ కంట్రోలర్ అనుమతిని కోరింది. సంబంధిత శాఖల నుండి అనుమతి వచ్చాక మధ్యాహ్నం 3.25 గంటలకు విమానాన్ని ల్యాండింగ్ చేశారు. గుండెపోటుకు గురైన ప్రయాణికురాలి కోసం విమానాశ్రయ సిబ్బంది విమానాశ్రయంలో అంబులెన్సును సిద్ధంగా ఉంచారు. ఆమెను ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.

## మల్లన్న లేవనెత్తిన అంశాలపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి: కాంగ్రెస్ నేత మధుయాష్కీ

**రాహుల్ గాంధీ ఆదేశాలతో కులగణన జరిగిందన్న మధుయాష్కీ**

**కొందరు నాయకులు సర్వేను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణ**

**పార్టీ గీత దాటితే అందర్నీ ఒకేలా చూడాలన్న మధుయాష్కీ**



కులగణనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవెనత్తిన అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణనపై రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని, ఆయన కీలక ఆదేశాలతోనే ఈ సర్వే జరిగిందని తెలిపారు. కానీ రాష్ట్రంలోని కొందరు నాయకులు కావాలనే ఈ సర్వేను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. అధిషా'నానికి తప్పుడు లెక్కలు అందించారని ఆయన అన్నారు. పార్టీలో అందరూ సమానమేనని, హద్దు మీరితే ఎవరైనా సరే చర్యలు తీసుకోవడం సహజమేనని అన్నారు. పార్టీ గీత దాటితే చర్యలు తప్పవని, కానీ అధిషా'నం అందరినీ ఒకేలా చూడాలని సూచించారు. తీన్మార్ మల్లన్న హద్దులు దాటారని, అది ఆయన అహంకారానికి నిదర్శనమని మధుయాష్కీ అన్నారు. రేవంత్ రెడ్డి, మల్లన్న స్నేహితులని, వారిరువురు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలా మాట్లాడుతున్నారు: తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు

**కులగణనపై అభ్యంతరాలు ఉంటే మండలిలో మాట్లాడవచ్చన్న సీతక్క**

**బీఆర్ఎస్ చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం చేసినందుకు అభినందించాలని వ్యాఖ్య**

**కులగణనకు 50 రోజుల సమయమిచ్చామన్న మంత్రి**




కొంతమంది బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. ఈరోజు తీన్మార్ మల్లన్న మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఆయన వ్యాఖ్యలకు సీతక్క కౌంటర్ ఇచ్చారు. కులగణనపై అభ్యంతరాలు ఉండి ఉంటే శాసనమండలిలో మాట్లాడవచ్చని సూచించారు. బీఆర్ఎస్ చేయలేనిది తమ ప్రభుత్వం చేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శించడం సరికాదని ఆమె అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమతో అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని తెలిపారు.

## అన్నదాత సుఖీభవ' పథకంపై కీలక ప్రకటన చేసిన అచ్చెన్నాయుడు

**మే నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్న అమలు చేస్తామన్న అచ్చెన్నాయుడు**

**అర్హత కలిగిన రైతులకు రూ. 20 వేలు ఇస్తామని వెల్లడి**

**రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య**

మే నెల నుంచి 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగిన రైతులందరికీ రూ. 20 వేల నగదు అందజేస్తామని చెప్పారు. కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' అమలుపై విధివిధానాలను ఖరారు చేస్తున్నామని తెలిపారు. రైతులను గత వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని... కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. భూసార పరీక్షలు లేవు, వ్యవసాయ యంత్రాలు లేవు, పంటల బీమా చెల్లింపులు లేవని దుయ్యబట్టారు. తాము రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మరో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ అవినీతి జరిగిందని చెప్పారు. ఈ విషయాన్ని లోతుగా పరిశీలించడానికి ఒక ఇండిపెండెంట్ కమిటీతో విచారణ వేసి 45 రోజుల్లో నివేదిక సమర్పిస్తామని తెలిపారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com